
సాక్షి 24|7
శ్రీకాకుళం
గురువారం 31-8-2017



రాజాం మండలం కంచరాం సమీపంలో రక్షణలేని మొక్క

- ఎవెన్యూ ప్లాంటేషన్ పేరుతో నిధుల వృథా
- ఎక్కడా కానరాని మొక్కలు
- అక్కడక్కడా నాటినా రక్షణ కరువు
- దృష్టిసారించని అధికారులు

మొక్కవోని నిర్లక్ష్యం!



రాజాం:

జిల్లా వ్యాప్తంగా ఈ ఏడాది వెలుగు, డీఆర్‌డీఏ శాఖలు 940 కిలోమీటర్ల మేర ఎవెన్యూ ప్లాంటేషన్ ద్వారా మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే ఇంతవరకూ 700 కిలోమీటర్ల మేర మొక్కలు నాటినట్లు అధికారిక రికార్డులు చెబుతున్నాయి. 940 కిలోమీటర్లలో 3.76 లక్షల మొక్కలు నాటాలనేది అధికారుల లక్ష్యం. కిలోమీటరుకు 400 మొక్కలు నాటాల్సి ఉంది. జిల్లాలో ఇంతవరకూ రెండు లక్షల 80 వేల మొక్కలను మాత్రమే నాటినట్టు అధికారులు చెబుతున్నారు. ఇవి కూడా కేవలం రికార్డులకే పరిమితం. చాలా చోట్ల మొక్కల జాడే లేదు. ప్లాంటేషన్ కోసం తీసుకొచ్చిన మొక్కల్లో కొన్ని పంచాయతీ

- మిగతా 2లో ▸

జిల్లాలో ఎవెన్యూ ప్లాంటేషన్ ప్రారంభించి నెల రోజులు కావస్తోంది. గతేడాది అడపాదడపా మొక్కలు నాటి ఈ కార్యక్రమాన్ని మమ అనిపించిన అధికారులు ఈ ఏడాది కూడా తూతూ మంత్రంగానే ఈ కార్యక్రమం చేపడుతున్నారు. ఈసారి కార్యక్రమం ప్రారంభించి నెలరోజులు పూర్తయినప్పటికీ అధికారులు మాత్రం లక్ష్యాన్ని చేరుకోలేకపోయారు. రికార్డుల్లో 75 శాతం లక్ష్యం పూర్తయినట్టు చూపిస్తుండగా.. వాస్తవం అందుకు భిన్నంగా ఉంది. మొక్కల జాడ మాత్రం ఎక్కడా కనిపించడంలేదు.

ఈ చిత్రాన్ని చూసి దేనికోసమో చందాలు వసూలు చేస్తున్నారనుకుంటే తప్పులో కాలేసినట్టే. పౌరసరఫరాల అధికారులకు నెలవారీ ఇవ్వాల్సిన మామూళ్ల కోసం ఓ డీలర్ల ప్రతినిధి ఇలా రేషన్ డీలర్లందరి నుంచి కొంత మొత్తాన్ని వసూలు చేస్తున్నారు. ఈ ఘోరం వీరఘట్టంలో 'సాక్షి' కెమెరాకు బుధవారం చిక్కింది.



పైసా వసూల్!

- రేషన్ డీలర్ల నుంచి నెలవారీ మామూళ్లు వసూలు
- సమావేశాల పేరిట వసూళ్ల దందా
- మధ్యవర్తులతో తప్పుడు పనులు కానిచ్చేస్తున్న పౌరసరఫరాల శాఖలోని కొంతమంది సిబ్బంది
- 'సాక్షి'కి చిక్కిన వైనం

వీరఘట్టం తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం రేషన్ డీలర్ల సమావేశాన్ని అధికారులు నిర్వహించారు. సమావేశానికి మండల డీలర్లంతా దాదాపుగా హాజరయ్యారు. ఇంతలో మరో డీలరు తెల్ల కాగితంపై రేషన్ డిపోల నంబర్లు రాస్తూ, మరో పక్క డబ్బులు వసూలు చేస్తున్నాడు. దీన్ని చూసిన 'సాక్షి' సంబంధిత వ్యక్తిని ప్రశ్నించగా.. నీకు తెలియనిదా తమ్ముడూ...సమావేశం రోజున మాకీ తంతు తప్పదు అని నిస్సిగ్గుగా బదులిచ్చాడు.

వీరఘట్టం: ఇంత బహిరంగంగా పౌరసరఫరాలశాఖ అధికారులు బరితెగించి డీలర్ల నుంచి వసూళ్లకు పాల్పడితే డిపోల పనితీరును వీరు ఎలా పర్యవేక్షించగలరని, డిపోల్లో జరుగుతున్న అక్రమాలను ఎలా అరికట్టగలరని పలువురు ప్రశ్నిస్తున్నారు.

ఇదీ విషయం

రేషన్ డీలర్లకు ప్రతీ నెల 16, 30వ తేదీల్లో సమావేశాలను అధికారులు నిర్వహిస్తుంటారు. డిపోల్లో తనిఖీల సమయంలో చేయాల్సిన పనులన్నీ ఇక్కడే నిర్వహించడం అలవాటుగా మారింది. ఈ పాస్ యంత్రాలకు కావాల్సిన రిబ్బన్లు ఇవ్వడం, రికార్డులపై సంతకాలు పెట్టడం, అనంతర డీలర్ల వద్ద నుంచి డిపోల వారీగా కార్డుల సంఖ్యను బట్టి డబ్బులు

- మిగతా 6లో ▸

ఉద్దానంలో భూప్రకంపనలు
- 2 సెకెన్ల పాటు కంపించిన భూమి

3లో ▸

మాయని మచ్చ తీరని వేదన..!
- తాలాడపై మళ్లీ పోలీసుల నిఘా

7లో ▸

మొక్కవోని నిర్లక్ష్యం!

▶మొదటిపేజీ తరువాయి

కార్యాలయాల వద్ద వృథాగా దర్శనమిస్తున్నాయి. కొంతమంది వీటిని పెరట్లో నాటేందుకు అనాధికారికంగా పట్టుకుపోతున్నారు.

– రూ. 94 లక్షలు నిధులు



సంతకవిటి మండలం గుళ్లసీతారాంపురం పంచాయతీ కార్యాలయం వద్ద వృథాగా ఉన్న మొక్కలు

ఎవెన్యూ ప్లాంటేషన్‌కు సంబంధించి మొక్కలను నర్సరీల ద్వారా జిల్లా డీఆర్‌డీఏ శాఖ కొనుగోలు చేస్తుంది. ఒక్కో మొక్కకు రూ. 25 చెల్లిస్తుంది. ఉసిరి, తురాయి, సిరిసెన, మారేడు, కాము తదితర జాతులకు చెందిన మొక్కలు నాటాలి. ఇప్పటికే జిల్లాలో 2.80 లక్షల మొక్కలు కొనుగోలు చేసి నాటినట్లు అధికారులు చెబుతున్నారు. మరో 96 వేలు నాటాల్సి ఉంది. వీటికి సంబంధించి వెలుగుశాఖ ద్వారా రూ. 94 లక్షల నిధులు నర్సరీలకు చెల్లించారు.

లక్షలాది రూపాయల ఖర్చు!

జిల్లాలో ఇప్పటి వరకూ 2.80 లక్షల మొక్కలను రోడ్లకు ఇరువైపులా నాటారు. ఒక్కో మొక్క నాటేందుకు 36 రూపాయలు చెల్లిస్తున్నారు. ఈ లెక్కన ఈ మొక్కలకు మొత్తం ఒక కోటీ రెండు లక్షల 96 వేల రూపాయల నిధులు వెచ్చించినట్లు రికార్డులు చెబుతున్నాయి. ఇవికాకుండా మొక్కల రవాణాకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా రూ. 5 లక్షలు ఖర్చు చేశారు.

– నెలకు రూ. 8,400 వేతనం

గతేడాదికంటే ఈసారి అధికారులు మరో అడుగుముందుకెశారు. ఒక్కో పంచాయతీకి ఒక్కో కిలోమీటరు నాటేందుకు కేటాయించారు. ఈ లెక్కన ఒక్కో కిలోమీటరులో 400 మొక్కలు నాటగా, వాటిని సంరక్షించేందుకు వాచ్ అండ్ వాటర్ మ్యాన్లను నియమిస్తున్నారు. ఎంఎంఎస్ ద్వారా ప్రతీ పంచాయతీలో ఇద్దరు వాచ్ అండ్ వాటర్ మ్యాన్లు నియమించినట్లు అధికారులు కూడా ధ్రువీకరించారు. ఒక్కో వాచర్‌కు రూ. 4,200 నెలకు ఇస్తున్నట్లు తెలిపారు. అంటే ఒక్కో పంచాయతీలో రూ. 8400 నిధులు వెచ్చిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా నెల రోజులకు సంబంధించి రూ. 58.80 లక్షలు కేటాయిస్తున్నారు.

జాడలేని మొక్కలు

లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తుండగా మొక్కలు మాత్రం ఎక్కడా కానరావడం లేదు. కొన్నిచోట్ల మొక్కలు నాటినప్పటికీ కంచెలు మాత్రం కట్టలేదు. కంచెలు కట్టే బాధ్యత వాచ్ అండ్ వాటర్ మ్యాన్లపైన, పంచాయతీ పాలకులపై అధికారులు పెట్టారు. అయితే అవగాహనా రాహిత్యం కారణంగా పంచాయతీలు కంచెల ఏర్పాటుకు ముందుకురాలేదు. ఫలితంగా మొక్కలను పశువులు తినేస్తున్నాయి. కొన్నిచోట్ల మోడివారిపోతున్నాయి. చాలా చోట్ల గోతులు మాత్రమే దర్శనమిస్తున్నాయి. పలుచోట్ల మొక్కలు ఇంకా పంచాయతీ కార్యాలయాల్లోనే ఉన్నాయి.

పీడీ ఏమన్నారంటే...

లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తున్నా మొక్కల జాడలేని విషయాన్ని డీఆర్‌డీఏ పీడీ డాక్టర్ జి. కిశోర్‌కుమార్ వద్ద ‘సాక్షి’ ప్రస్తావించగా.. ఎవెన్యూ ప్లాంటేషన్‌కు సంబంధించి మొక్కలు పూర్తిస్థాయిలో నాటలేదని అంగీకరించారు. మొక్కలు నాటడంతో పాటు సంరక్షణ బాధ్యత పంచాయతీలపై ఉందన్నారు. కంచెల ఏర్పాటుకు ప్రత్యేక నిధుల్లేవన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో మొక్కల కొనుగోలు జరుగుతోందని, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నర్సరీల నుంచి మొక్కలు వస్తున్నాయన్నారు.

నిధులు వృథా



మాకు గతంలో ఇందిరమ్మ పచ్చతోరణం మొక్కలు ఇచ్చారు.నాలుగేళ్లు కావస్తుంది. ఈ మొక్కలు పెద్దవి అయ్యాయి. మొక్కల పెంపకానికి సంబంధించి నిధులు ఇవ్వడంలేదు. ఇప్పుడు కొత్తగా మొక్కల పెంపకం పేరుతో నిధులు వృథాగా ఖర్చు చేస్తున్నారు.

– సూర శ్రీరాములు, ఉపాధి వేతనదారు, చింతలపేట, సంతకవిటి మండలం.


ఉపాధి పనుల్లేవు



మా గ్రామంలో సకాలంలో ఉపాధి పనులు ఇవ్వడం లేదు. నీరు–చెట్టుకు, మొక్కల పేరుతో నిధులు దోచేస్తున్నారు. కొత్తగా నాటుతున్న మొక్కలకు రక్షణ కూడా లేదు. మా పంచాయతీలో మొక్కలే కనిపించడంలేదు.

– పోతురాజు గోపి, కాకరాపల్లి.

రక్షణ చర్యలు ల్లేవు



మొక్కల పెంపకం మంచి కార్యక్రమం. కానీ మొక్కల పెంపకానికి సంబంధించి ప్రత్యేక రక్షణ చర్యల్లేవు. నిధులు వృథాగా పోతున్నాయి. నర్సరీలు పేరుతో నిధులు దోచేస్తున్నారు.దీన్ని అరికట్టాలి.

– టంకాల పాపినాయుడు, జెడ్పీటీసీ సభ్యుడు, రాజాం.

అనుమానాస్పద స్థితిలో ఆటోడ్రైవర్ మృతి

● ఆలస్యంగా వెలుగులోకి..



రోదిస్తున్న మృతుడు భార్య లోకేశ్వరి



మృతుడి ఇంటి సమీపంలో వివరాలు సేకరిస్తున్న పోలీసులు

పాతపట్నం:

పాతపట్నం పరిధిలోని తిడ్డిమి రోడ్డులో మహేంద్ర డిగ్రీ కళాశాల సమీపంలోని ఇంట్లో పాతపట్నం ఎస్సీకాలనీకు చెందిన ఆటోడ్రైవర్ పొట్నూరు రమేష్(43) అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. ఇక్కడి తోటలో ఉన్న ఇంట్లో నుంచి బుధవారం దుర్వాసన రావడంతో తలుపులు తీయగా మృతదేహం కనిపించడం స్థానికంగా సంచలనం రేకెత్తింది. ఈ ఘటనకు సంబంధించి స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి.

పాతపట్నం శివారున ఉన్న తోటలోని ఇంట్లో రమేష్ నివాసముంటున్నాడు. శివారు ప్రాంతం కావడంతో ఇక్కడ జనసంచారం ఉండదు. బుధవారం ఉదయం పది గంటల సమయంలో ఆవుల మేతకు వెళ్లిన ఓ వ్యక్తికి ఇంట్లో నుంచి దుర్వాసన రావడంతో దగ్గరకు వెళ్లి చూశాడు. మృతదేహం కనిపించడంతో ఇరుగుపొరుగువారికి చెప్పాడు. వారు పాతపట్నం ఎస్సీకాలనీలో ఉంటున్న మృతుడు తమ్ముడు శంకర్‌కు సమాచారం అందించారు. ఇంటికి వెళ్లి చూడగా మృతదేహం తన అన్నయ్య రమేష్‌దేనని గుర్తించాడు. సమాచారం అందుకున్న హెచ్‌సీ బి.రామకృష్ణ, సిబ్బంది పి.దాలినాయుడు, వై.శ్రీనివాసరావులు సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితి సమీక్షించారు. ఇంటో నుంచి తీవ్ర స్థాయిలో దుర్వాసన వెదజల్లడంతో రమేష్ మృతి చెంది నాలుగైదు రోజులు దాటవచ్చని భావిస్తున్నారు. వెంటనే కోటబొమ్మాళి మండలం రామేశ్వరంలో ఉంటున్న మృతుడు భార్య లోకేశ్వరికి, పిల్లలు చందు, త్రిషలకు ఫోన్‌లో సమాచారం అందించారు. వారు హుటాహుటిన ఇంటికి వచ్చి కన్నీరుమున్నీరుగా విలపించారు.

అంతా అనుమానాస్పదమే..

ఇంటికి విద్యుత్ వైరింగ్ చేయపోవడంతో వైర్లు వేలాడుతూ కనిపిస్తున్నాయి. వాటి మధ్యే రమేష్ మృతదేహం ఉంది. దీంతో విద్యుత్ ప్రమాదం జరిగి మృతి చెంది ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. రమేష్ ఆటో నడుపుతూ ఉండేవాడు. నాలు గు సంవత్సరాల క్రితమే ఇక్కడికి వచ్చి జీవిస్తున్నాడు. భార్య లోకేశ్వరి పదిరోజుల కిందట మేనత్త మృతి చెందడంతో కన్నవారి ఇంటికి వెళ్లింది. అప్పుటి నుంచి ఇంత వరకు రాలేదు. భర్త ఇష్ట ప్రకారమే వెళ్లానని ఆమె చెబుతోంది. కుమారుడు చందు ఎచ్చెర్ల మండలం దుప్పలవలస గురుకుల పాఠశాలలో 8వ తరగతి, కుమార్తె శ్రీకాకుళం రూరల్ మండలం సింగుపురం కేజీబీవీలో 7వ తరగతి చదువుకుంటున్నారు. కాగా, మృతదేహానికి ఇం ట్లోనే పంచనామా చేసి పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం మృతదేహన్ని భార్యకు అప్పగించారు. వీఆర్‌ఓ కె.శేషగిరి ఫిర్యాదు మేరకు అనుమానాస్పద కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేస్తామని హెచ్‌సీ రామకృష్ణ తెలిపారు.

అక్రమ రవాణా ధాన్యం సీజ్

రాజాంసిటీ: రాజాం మీదుగా అక్రమంగా రవాణా అవుతున్న ధాన్యం బస్తాలను సీజ్ చేసినట్లు తహసీల్దార్ వై.శ్రీనివాసరావు తెలిపారు. రాజాం పోలీసులు పట్టుకున్న 106 బస్తాల ధాన్యం లారీని తమకు బుధవారం అప్పగించారని పేర్కొన్నారు. ఎంఎల్‌ఎస్ పాయింట్ భవనం వద్ద ఈ ధాన్యాన్ని సీజ్‌చేసి వివరాలను జిల్లా అధికారులకు తెలియజేశామని తెలిపారు. వీఆర్వోతో దర్యాప్తు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

ఉద్దానంలో భూప్రకంపనలు

● ఇళ్ల నుంచి రోడ్డుపైకి పరుగులు తీసిన జనం
● 2 సెకెన్ల పాటు కంపించిన భూమి

మందస/సోంపేట/కాశీబుగ్గ: మందస మండలంలోని పలు ప్రాంతాల్లో బుధవారం సాయంత్రం భూమి స్వల్పంగా కంపించింది. మందస, హరిపురం, కిల్లోయి, సిరిపురం, బుడార్సింగి, పిడిమందస, కొండలోగాం, చిన్నకోస్టా తదితర ప్రాంతాల్లో సాయంత్రం 4.55 గంటల సమయంలో సుమారు రెండు సెకెన్ల పాటు భూమి కంపించిందని స్థానికులు చెబుతున్నారు. సోంపేట మండలంలో సోంపేట, బారువ పరిసర గ్రామాల్లో స్వల్పంగా భూమి కంపించింది. బారువలో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. ఎటువంటి నష్టం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. తీర ప్రాంత గ్రామాల్లో సైతం స్వల్పంగా భూమి కంపించిందని మత్స్యకారులు చెబుతున్నారు.

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీలో అతి స్వల్పంగా భూమి కంపించింది. దీంతో ప్రజలు భయాందోళనకు గురై ఇళ్ల నుంచి బయటకు వచ్చారు.



కాశీబుగ్గ: ఇళ్ల నుంచి బయటకు వచ్చిన జనం

పంటపొలాల్లోకి దూసుకెళ్లిన ఇసుక లారీ



పొలాల్లో బోల్తా పడిన ఇసుక లారీ

ఆమదాలవలస రూరల్:

మండలంలోని పాత నిమ్మతొర్లాడ సమీపంలో ఆర్ అండ్‌బీ రహదారి పక్కనే ఉన్న పంటపొలాల్లోకి ఇసుక లారీ దూసుకెళ్లి బోల్తాపడింది. మంగళవారం అర్ధరాత్రి జరిగిన ఈ ప్రమాదంలో డ్రైవర్, క్లీనర్‌కు ఎటువంటి ప్రమాదం జరగలేదు. ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా జరుగుతుందని చెప్పడానికి ఈ ప్రమాదమే నిదర్శనంగా చెప్పుకోవచ్చు. మండలంలో జీకేవలస, నిమ్మతొర్లాడ, కొరపాం, కొత్తవలస, పాత నిమ్మతొర్లాడ గ్రామాల్లో నాగావళి నదీతీరం నుంచి ఇసుక అక్రమ రవాణా నిత్య కృత్యంలా మారింది. అందులో భాగంగానే ఇసుకను ఇతర జిల్లాలకు తరలించే క్రమంలో ఇసుక లోడుతో లారీ బోల్తా పడింది. పంటపొలాల్లోకి లారీ దూసుకెళ్లిందన్న సమాచారం మేరకు రెవెన్యూ, పోలీస్ అధికారులు సంఘటన స్థలాన్ని బుధవారం పరిశీలించారు. ఇసుక అక్రమంగా రవాణా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ బాబ్జీరావు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

భవిష్యం

మేషం: పనుల్లో జాప్యం. ఆర్థిక ఇబ్బందులు తప్పకపోవచ్చు. ఆకస్మిక ప్రయాణాలు. ఆలయ దర్శనాలు. అనారోగ్యం. వృత్తి, వ్యాపారాలలో చికాకులు.

వృషభం: శ్రమాధిక్యం. పనుల్లో తొందరపాటు. ప్రయాణాలలో అవాంతరాలు. వ్యయ ప్రయాసలు. బంధువులతో తగాదాలు. వృత్తి, వ్యాపారాలు మందగిస్తాయి.



మిథునం: చిరకాల స్వప్నం నెరవేరుతుంది. విద్యావకాశాలు. ప్రముఖులతో పరిచయాలు. పలుకుబడి పెరుగుతుంది. వ్యాపార, ఉద్యోగాలలో నూతనోత్సాహం.

కర్కాటకం: కొత్త విషయాలు తెలుసుకుంటారు. ఆర్థిక ప్రగతి. పరిచయాలు పెరుగుతాయి. శుభవార్తలు. వాహనయోగం. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు కొత్త హోదాలు.

సింహం: పనుల్లో అవాంతరాలు. వృథా ఖర్చులు. బంధువులతో మాటపట్టింపులు. అనారోగ్యం. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళ పరిస్థితి.

కన్య: కొన్ని సమస్యలు వేధిస్తాయి. ఆరోగ్యభంగం. ముఖ్యమైన వ్యవహారాలు మందకొడిగా సాగుతాయి. దూరప్రయాణాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో చికాకులు పెరుగుతాయి.

తుల: పరిచయాలు పెరుగుతాయి. ఆసక్తికర సమాచారం. విందువినోదాలు. యత్నకార్యసిద్ధి. ఉద్యోగావకాశాలు. వృత్తి, వ్యాపారాలలో ఉత్సాహవంతంగా ఉంటుంది.

వృశ్చికం: కుటుంబ, ఆరోగ్యసమస్యలు. వ్యయప్రయాసలు. ఆదాయానికి మించిన ఖర్చులు. ప్రయాణాలు వాయిదా. వృత్తి, వ్యాపారాలలో నిరుత్సాహం.

ధనుస్సు: చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. కార్యజయం. భూములు, వాహనాలు కొంటారు. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు పదోన్నతులు.

మకరం: శ్రమ పెరుగుతుంది. ఆకస్మిక ప్రయాణాలు. ఇంటాబయటా ఒత్తిడులు. దైవ దర్శనాలు. అనారోగ్యం. వృత్తి, వ్యాపారాలలో నిరాశ.

కుంభం: పలుకుబడి పెరుగుతుంది. శుభవార్తలు. వాహనయోగం. చర్చలు ఫలిస్తాయి. వస్తులాభాలు. వ్యాపారాలలో పురోగతి. ఉద్యోగులకు విధుల్లో చికాకులు తొలగుతాయి.

మీనం: పనులు సకాలంలో పూర్తి చేస్తారు. ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉంటుంది. సన్నిహితుల సాయం అందుతుంది. వ్యాపారాలు, ఉద్యోగాలలో అనుకూలత.

– సింహంభట్ల సుబ్బారావు

సేవలు

సోమవారం	మంగళవారం	బుధవారం	గురువారం	శుక్రవారం	శనివారం	ఆదివారం
సంస్కృతి	రైల్వే	ప్రజావసరాలు	మనకోసం	లైఫ్ స్టైల్	షాపింగ్	రవాణా

బ్యూటీ పార్లర్లు, ఎరోబిక్ సెంటర్లు ఫోన్ నంబర్లు

శ్రీకాకుళం

సుధా బ్యూటీ క్లీనిక్	9949026876
వనిత బ్యూటీ క్లీనిక్	9246658633
స్వర్ణ బ్యూటీ క్లీనిక్	8341022466
కింజల్ బ్యూటీ క్లీనిక్	9603434899
సఖీ బ్యూటీ క్లీనిక్	8500702528
సృజన బ్యూటీ క్లీనిక్	9295165579
లతాస్ బ్యూటీ క్లినిక్	9848861888
వర్ణాస్ బ్యూటీ క్లీనిక్	8500363292
వినీలా బ్యూటీ క్లీనిక్	9059828222
శ్వేతా బ్యూటీ క్లీనిక్	8519872170
వీఎల్‌సీసీ సెలూన్	221717

జిమ్స్

ఫిట్‌నెస్ జోన్(ఏసీ)	9866220334
ఫిట్‌నెస్‌జోన్ నాన్ ఏసీ	7382644425
బ్లిస్(ఏసీ) కిమ్స్ ఎదురు	9966301155
ఆదిత్య	8374747442

రాజాం

సహజ బ్యూటీ పార్లర్:	9966168377
ప్రతిభా బ్యూటీ పార్లర్	9014693766
చరిష్మా బ్యూటీ పార్లర్	9440954840
ఆదిత్య బ్యూటీ పార్లర్	8897854303
ఏంజెల్ బ్యూటీ పార్లర్	8500100144
సాయిచరిష్మ బ్యూటీ పార్లర్	9652884659
సాయిజ్యోత్స్న బ్యూటీ పార్లర్	9393372754
పూర్ణ బ్యూటీ పార్లర్	8096299987
రాజేశ్వరి బ్యూటీ పార్లర్	8106690090

నరసన్నపేట

పరిమళ బ్యూటీ పార్లర్	7569116969
మూన్‌లైట్ బ్యూటీ పార్లర్	8688256868
డ్రీమ్స్ బ్యూటీ పార్లర్	9573978189
రోజ్ బ్యూటీ పార్లర్	7793915299

టెక్కలి

నేచురల్ బ్యూటీ పార్లర్	9440955610
హెర్బల్ బ్యూటీ పార్లర్	8790222214
డిగ్నిటీ బ్యూటీ పార్లర్	9391738122
ఎస్.ఎస్ బ్యూటీ పార్లర్	9493713793

ఆమదాలవలస

సౌందర్య బ్యూటీపార్లర్	94411 22876

ఎరోబిక్స్ (పలాస)

స్వాతి ఎరోబిక్స్	7799811279

అంబులెన్స్‌ల ఫోన్ నంబర్లు

ప్రవేట్ అంబులెన్స్ డ్రైవర్లు (శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో ఉండే)

అప్పలరాజు	9441569470
మురళీ	9989299094
లక్ష్మణ	9951266889
చలపతి	9704505181
ఈకాంవెల్ అంబులెన్స్	08942–224142
రెడ్‌క్రాస్ అంబులెన్స్, శ్రీకాకుళం	08942–226555

తిరుమల సమాచారం



తిరుమలలో బుధవారం భక్తుల రద్దీ తక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 12 కంపార్టుమెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం : గదుల వివరాలు:

ఉచిత గదులు	– ఖాళీ లేవు
రూ.50 గదులు	– ఖాళీ లేవు
రూ.100 గదులు	– ఖాళీ లేవు
రూ.500 గదులు	– ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ – 250,
వసంతోత్సవం – 150 ఖాళీ ఉన్నాయి
ఆర్జిత బ్రహ్మోత్సవం – 200 ఖాళీ ఉన్నాయి

గురువారం ప్రత్యేక సేవ : తిరుప్పావడ

ఆదిత్యుని సమాచారం



- అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామికి గురువారం తెల్లవారుజామున 4 గంటలకు మేలు కొలుపు, సుప్రభాత సేవ. అనంతరం ఉషఃకాలార్చన, మంత్రపుష్పం, బాలభోగం, స్వామికి నిత్యపూజలు
- 6 గంటల నుంచి భక్తులకు సర్వదర్శనం, నిత్య ప్రసాదం పంపిణీ
- 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సూర్యనమస్కారాల సేవ
- 8:30 నుంచి 11 గంటల వరకు అర్జితసేవలు
- స్వామివారి క్షేత్ర పాలకులైన లక్ష్మీనరసింహ స్వామికి చందనపూజ
- మధ్యాహ్నం 12 గంటల నుంచి నిత్య అన్నదానం
- 12:30 నుంచి 1:30 గంటల వరకు మహానివేద సేవ, మహారాజభోగం
- 2 నుంచి 3:30 గంటల వరకు స్వామి వారి పవళింపుసేవ
- సాయంత్రం ఆరు గంటలకు మంత్ర పుష్పం, మంగళహారతి
- రాత్రి 7:30 గంటలకు ఏకాంతసేవ.
- 8 గంటలకు పవళింపుసేవ

శ్రీముఖలింగం సమాచారం



- శ్రీముఖలింగేశ్వరునికి గురువారం ఉదయం ఐదు గంటలకు సుప్రభాతసేవ, అనంతరం లోక కల్యాణార్థం ఆలయ ధర్మకర్త పర్లాఖిముండి రాజావారి పేరిట ఏకవారాభిషేకం, ప్రత్యేక పూజలు
- 12:30 గంటలకు రాజావారి అన్నభోగం.
- ఒంటిగంట నుంచి రెండు వరకూ కవాటు బంధనం.
- 2 గంటల నుంచి సర్వదర్శనాలు
- సాయంత్రం 5:30 గంటలకు పూజలు, నీరాజనం, మంత్రపుష్పం.
- అనంతరం స్వామివారికి క్షీరాన్న భోగం.
- రాత్రి 8 గంటలకు పవళింపు సేవ.

సింహాచలం సమాచారం



- ఉదయం 4 గంటలకు సుప్రభాత సేవ, 5 గంటలకు ఆరాధన
- ఉదయం 7 నుంచి దర్శనాలు ప్రారంభం
- ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 12.15 వరకు రాజభోగం (దర్శనాలు నిలుపుదల)
- మధ్యాహ్నం 12.15 నుంచి 2.30 వరకు దర్శనాలు
- మధ్యాహ్నం 2.30 నుంచి 3 వరకు విరామం
- మధ్యాహ్నం 3 నుంచి రాత్రి 7 వరకు దర్శనాలు
- రాత్రి 7 నుంచి 8.30 వరకు ఆరాధన
- రాత్రి 8.30 నుంచి 9 వరకు దర్శనాలు

గమనిక : రోజూ ఉదయం సుప్రభాత సేవలో పాల్గొనే భక్తులు రూ.100 టికెట్ తీసుకుని పాల్గొనవచ్చు. ఉదయం, రాత్రి జరిగే ఆరాధన సేవల్లో పాల్గొనే భక్తులు రూ.200 టికెట్ తీసుకుని పాల్గొనవచ్చు. అంతరాలయంలో అష్టోత్తర పూజలో రూ.200 టికెట్ (కపుల్) తీసుకుని పాల్గొనవచ్చు. ప్రతి గురువారం జరిగే స్వర్ణపుష్పార్చనకు భక్తులు రూ. 1,116 టికెట్ తీసుకుని పాల్గొనవచ్చు.

శ్రీకూర్మం సమాచారం



- శ్రీకూర్మనాథాలయంలో గురువారం ఉదయం 6 గంటలకు సుప్రభాత సేవ, నిత్యాభిషేకం, నిత్యార్చన, ప్రాబోధిక, తిరువారాధన, మంగళాశాసనం, బాలభోగం, సర్వదర్శనం
- మధ్యాహ్నం 12 గంటలకు రాజభోగం
- రాత్రి 7 గంటలకు నిత్యతిరువారాధన, మంగళాశాసనం
- రాత్రి 8 గంటలకు పవళింపుసేవ

బులియన్

విశాఖపట్నం

బంగారం(24సి. 10గ్రా.)	30,350–00
బంగారం(22సి. 10గ్రా.)	28,230–00
వెండి (కిలో)	40,900–00

కోడిగుడ్ల ధరలు

హోల్‌సేల్ ధరలు (100 గుడ్లు)

విశాఖపట్నం	రూ. 362.00
విజయనగరం	రూ. 366.00
శ్రీకాకుళం	రూ. 366.00

చికెన్

బ్రాయిలర్

లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
₹ 97	₹149	₹ 169

శ్రీకాకుళం వాతావరణం

గరిష్టం	కనిష్టం
32.6 °	26.5 °

నేడు : ఉదయం అనుకూలంగా ఉంటుంది. మోస్తరు వర్షం పడుతుంది. గాలులు వీస్తాయి. సాయంత్రం నిర్మలంగా ఉంటుంది. గరిష్టం 34 డి. కనిష్టం: 28డి.

రేపు : ఉదయం వేడిగా ఉండవచ్చు. వర్షం పడవచ్చు. తేలికపాటి గాలులు వీయవచ్చు. సాయంత్రం నిర్మలం కావచ్చు. గరిష్టం: 31డి. కనిష్టం: 25డి.

శనివారం: ఉదయం అనుకూలంగా ఉండవచ్చు. వర్షం పడవచ్చు. గాలులు వీయవచ్చు. సాయంత్రం నిర్మలంగా ఉండవచ్చు. గరిష్టం : 30డి. కనిష్టం : 25డి.

బుల్లితెర

W

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30	నిరీక్షణ
ఉ.07.00	న్యూస్ 360
ఉ.07.30	కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.09.00	రీజనల్ న్యూస్
ఉ.09.30	మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.30	స్క్రీన్‌ప్లే
ఉ.11.30	పొలిటికల్ కారిడార్
మ.02.30	డాక్టర్స్ టైమ్
సా.04.30	మార్గం
సా.05.00	స్పీడ్ న్యూస్
సా.05.30	ఉర్దూ న్యూస్
రా.07.30	పొలిటికల్ కారిడార్
రా.08.00	ఫోర్త్ ఎస్టేట్
రా.09.00	న్యూస్ 360
రా.09.30	మ్యాగజీన్ స్టోరీ
రా.10.30	స్క్రీన్‌ప్లే
రా.11.30	న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 గూఢచారి 117
ఉ.09.30 శేషాద్రి నాయుడు
మ.12.00 పోస్ట్‌మ్యాన్
మ.03.00 శ్రీమతి వెళ్లొస్తా
సా.06.00 ఆంధ్రుడు



మూవీస్ నౌ
ఉ.08.20 స్పిసిస్
ఉ.10.20 క్లిఫ్ హ్యాంగర్
మ.02.45 రష్ అవర్ 3
సా.05.55 సూపర్‌మాన్ రిటర్న్స్
రా.09.00 టాయ్ స్టోరీ



హెచ్‌బీవో
ఉ.08.09 ఘోస్ట్ షిప్
ఉ.09.42 ఫూల్స్ గుడ్
ఉ.11.38 కుంగ్‌ఫు పాండా 2
సా.05.10 ఐపీ మ్యాన్ 3
రా.07.00 ద అకౌంటెంట్



సోనీ పిక్స్
ఉ.0626 సెంటర్ స్టేజ్
ఉ.11.26 బ్యాటిల్‌షిప్
మ.01.47 ద ఇంక్రెడిబుల్ హల్క్
సా.06.13 వాటర్‌వరల్డ్
రా.09.00 జురాసిక్ పార్క్



మా మూవీస్
ఉ.07.00 పెద్దోడు చిన్నోడు
ఉ.09.00 ఆనంద్
మ.12.00 షాక్
మ.03.00 ఎందుకంటే ప్రేమంట
సా.05.00 సింగం



జీ సినిమా
ఉ.07.50 ఆవారా పాగల్ దీవానా
ఉ.10.54 ఐ
మ.02.42 సిర్ఫ్ తుమ్
సా.05.41 హసీనా మాన్ జాయేగీ
రా.09.00 నామ్ షబానా

గండికి కారణం దోపిడీనే..!


నీట మునిగిన పంట పొలాలను చూస్తున్న రైతులు

- నీరు–చెట్టు దోపిడీతోనే కాలువకు గండి
- పచ్చ చొక్కాల ఉపాధి కోసం కాలువలో పూడిక తీయని వైనం
- వరద ముప్పులో వెయ్యి ఎకరాలు


శ్రీకూర్మం కాలువకు ఏర్పడిన గండి

గార:

అధిక వర్షాలు, నాగావళి నదికి వరద పోటు వల్ల నారాయణపురం కాలువకు గండి ఏర్పడింది. అయితే గండి వెనుక అసలు కారణాలు వేరే ఉన్నాయంటున్నారు. రెండేళ్లుగా కాలువలో పూడిక తీత పనులు జరగకపోవడం వల్లనే గండి పడిందని స్థానికులు చెబుతున్నారు. నియోజకవర్గానికి సాగునీరందించే శ్రీకూర్మం (నారాయణపురం) కాలువకు మంగళవారం భారీ గండి పడడంతో వెయ్యి ఎకరాల పంట నీట మునిగింది.

సోమవారం రాత్రి నుంచి భారీ వర్షాలు కురవడం, పూడిక తీత పనులు చేయకపోవడంతో పాటు గట్లు బలహీనంగా ఉండటంతో లంకపేట గ్రామం సమీపంలో నల్లాన మన్మధరావు పొలం వద్ద గండి ఏర్పడింది. దీంతో గొంటి, చీడిపేట, లంకపేట, దీపావళి, మెండపేట, రాళ్లపేట తదితర గ్రామాలకు చెందిన రైతులకు కోలుకోలేని దెబ్బ తగిలింది.

ఆ పనులే కారణం

ఏటా ప్రభుత్వం సాగునీటి కాలువల ఆధునికీకరణ పనులు చేస్తుంది. టీడీపీ అధికారంలోకి వచ్చాక నీరు–చెట్టు పేరు చెప్పి టీడీపీ కార్యకర్తల జేబులు నింపారు. కానీ అసలు పని మర్చిపోయారు. యంత్రాలతో పనులు కానిచ్చేసి వదిలేశారు.

దాని ఫలితంగానే ఇప్పుడు కాలువకు గండి పడిందని రైతులు ఆరోపిస్తున్నారు. 2015 మార్చి, ఏప్రిల్‌లో నారాయణపురం కాలువకు రూ.24 లక్షలు మంజూరు చేశారు. మూడు విడతలుగా ఆ నిధులు మంజూరు చేయగా పనులు అధ్వానంగా తయారయ్యాయి. ఒక వైపు నీరు ప్రవహిస్తుంటే మరో వైపు పైపైనే పనులు పూర్తి చేసేశారు. ఉపాధి హామీ కూలీలు చేసిన పనిని కాంట్రాక్టర్ తన పనిగా రికార్డు చేయించాడు. దీనిపై అప్పట్లో 'సాక్షి' వార్తలు ప్రచురించడంతో రూ.84 వేలు బిల్లులో మినహాయించారు. ఈ పనులతో గట్లు బలహీనమవుతున్నాయని కూడా సాక్షి హెచ్చరించింది. ఆ తర్వాత 2016లో కేవలం సిమెంట్ వర్క్‌లు మంజూరు కావడంతో పూడిక తీతను ఇంజినీరింగ్ అధికారులు మరిచారు. ఫలితంగా కాలువకు గండ్లు ఏర్పడ్డాయి.

ధర్మాన హయాంలో..

గత ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన ధర్మాన ప్రసాదరావు ముందుచూపుతో కాలువల ఆధునికీకరణకు నాగవళి నది నుంచే పనులు చేపట్టారు. రూ.60 లక్షల మేర ఆన్‌లైన్‌లో టెండర్లు పిలిచి పనులు చేసి ప్రతి పనిని అవినీతి లేకుండా చేశారు. ప్రతి ఏడాది పూడికతీత పనులు ఖరీఫ్ ప్రారంభం కాక మునుపే చేసేవారు. దాంతో ఇంతకన్నా భారీ వర్షాలు, హుద్‌హుద్, నీలం, లైలా వంటి తుపాన్లకు కాలువకు గండ్లు పడలేదని స్థానిక రైతులు ధర్మాన పరిపాలనను గుర్తు చేసుకుంటున్నారు.

400 పశువులకు ఉచిత టీకాలు

గార: పశువులకు వచ్చే గాలికుంటు వ్యాధి (సంచ) నివారణకు ముందుస్తు చర్యల్లో భాగంగా ఉచితంగా నివారణ టీకాలు వేస్తున్నట్లు అంపోలు పశువైద్య కేంద్రం వైద్యులు రఘునాథ్ అన్నారు. బుధవారం రామచంద్రాపురం పంచాయతీ శిమ్మపేట, అంబటివానిపేట తదితర గ్రామాల్లో గాలికుంటు వ్యాధి నివారణ శిబిరాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పూర్తి రాయితీతో నివారణ టీకాలను రైతులకు ఉచితంగా అందిస్తుందన్నారు. టీకాలు వేయించుకోలేని రైతులు సమాచారమిస్తే టీకాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో గోపాలమిత్ర గోవిందరావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

'విదేశీ వస్తువులను బహిష్కరించాలి'

శ్రీకాకుళం: మన దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలంటే చైనా, జపాన్, అమెరికా తదితర దేశాల్లో తయారయ్యే విదేశీ వస్తువులను ఉపయోగించకూడదని శ్రీచైతన్య టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ ఆర్.రామ్‌ప్రసాద్ అన్నారు. స్థానిక మహలక్ష్మీనగర్ కాలనీలో గల శ్రీచైతన్య టెక్నో స్కూల్‌లో బుధవారం స్మార్ట్ లివింగ్ కార్యక్రమంలో భాగంగా 'ఎంపవర్ ఇండియా' అనే విభిన్న కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ ఆర్.రామ్‌ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. ప్లాస్టిక్‌తో తయార య్యే వస్తువులను, పాలథీన్ కవర్లను ఉపయోగించకూడదని, స్వదేశం విడిచి విదేశాల్లో ఉద్యోగాలు నిర్వహించకూడదన్నారు. అలాగే మాదక ద్రవ్యాలు, మత్తు పానీయాలు సేవించకూడదని, రోడ్లను, మన చుట్టూ ఉండే పరిసరాల్లో చెత్తా చెదారం పారవేయకూడదని తెలిపారు.

మనదేశాన్ని అవినీతి రహిత, కాలుష్య రహిత స్వచ్ఛభారత్‌గా ఉంచాలని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల నుంచి ఏడురోడ్లు కూడలి వరకు విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల జోనల్ డీన్ ఎ. బాలరాజు, అకడమిక్ డీన్లు పి. కోటేశ్వరరావు, ఎ.ధర్మరాజు, సి–బ్యాచ్ ఇన్‌చారి జ జనార్ధ న్, వైస్ ప్రిన్సిపాల్ రాకేష్‌రాయ్, ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

సిండికేట్ బ్యాంకు ద్వితీయ వార్షికోత్సవం

పాతశ్రీకాకుళం: మండలంలోని పెదపాడులో గల సిండికేట్ బ్యాంకులో బుధవారం బ్యాంకు ద్వితీయ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ ఎస్.రవిబాబు మాట్లాడుతూ ఖాతాదారులకు తమ బ్యాంకు సేవలు మరింత దగ్గర కావాలన్నారు. గృహ రుణాలు, వ్యాపార రంగానికి సంబంధించిన రుణాలను ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం ఉత్తమ ఖాతాదారులను సన్మానించారు. సమావేశంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల కామర్స్ డిపార్ట్‌మెంట్ లెక్చరర్ కృష్ణారావు, సహాయ మేనేజర్ ఆర్.సూర్యప్రకాశ్‌లు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బ్యాంకు మేనేజర్

పైసా వసూల్!

మొదటిపేజీ తరువాయి

వసూలు చేయడం పౌరసరఫరాల అధికారులు చేస్తుంటారనే విమర్శలున్నాయి. అయితే నేరుగా వీరు వసూలు చేయనప్పటికీ.. ఒకరిద్దరు డీలర్లనే ఏజెంట్లుగా పెట్టుకొని పైసా వసూలు చేస్తున్నారు. ఇలా ప్రతీ నెల వేలాది రూపాయలను డీలర్ల నుంచి వసూలు చేస్తున్నట్లు పలువురు డీలర్లే బహిరంగ విమర్శలు చేస్తున్నారు. ఎవరైనా డబ్బులు ఇవ్వకుండా ఎదురిస్తే అలాంటి వారిని లక్ష్యంగా చేసుకొని సంబంధిత శాఖ సిబ్బంది వేధింపులకు గురి చేస్తుంటారనే ఆరోపణలున్నాయి. .

అక్రమ వసూళ్లు...

రేషన్ డిపోల్లో అక్రమాలను అరికట్టాల్సిన పౌరసరఫరాల అధికాలరులే వసూళ్లకు పాల్పడితే డిపోల పనితీరు ఎలా ఉంటుందో చెప్పాల్సిన అవసరం లేదు. పౌరసరఫరాల అధికారులు అక్రమ వసూళ్లు చేస్తుండడంతో డిపోల్లో నిత్యావసర సరుకుల పంపిణీ అస్తవ్యస్తంగా మారింది. ఎవరైనా ఫిర్యాదు చేస్తే చర్యలు చేపడతామని బదులిస్తూ ఉత్తుత్తి తనిఖీలు చేపడుతున్నట్లు ఆరోపణలు వెల్లువెతుతున్నాయి.

డిపోల తనిఖీ జాడేలేదు..

ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టంగా నిర్వహిస్తున్నామని చెబుతున్న పౌరసరఫరాల అధికారులు ఏనాడైనా డిపోలను తనిఖీ చేస్తున్నారా అంటే .. లేదనే చెప్పవచ్చు. సమావేశాలు జరిగేటప్పుడు రికార్డులన్నీ అక్కడకే తెప్పించుకుని సంతకాలు పెట్టేస్తూ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు చెబుతున్నారనే విమర్శలున్నాయి. దీంతో డిపోలపై పర్యవేక్షణ కొరవడడంతో రేషన్ పంపిణీ అస్తవ్యస్తంగా మారిందని ప్రజలు వాపోతున్నారు. ఏది ఏమైనప్పటికీ ఇలా పైసా వసూళ్లు చేస్తుండడంతో రేషన్ డిపోల్లో పారదర్శకత కొరవడుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఉన్నతాధికారులు ఇటువంటి చర్యలపై దృష్టి సారించి అక్రమ దందాలను అరికట్టాలని పలువురు కోరుతున్నారు.

ఆఫీసుకు రండి మాట్లాడుదాం

డీలర్ల సమావేశాన్ని నిర్వహించిన పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తహసీల్దార్ సోమేశ్వరరావును వసూళ్ల దందాపై 'సాక్షి' ఫోన్లో సంప్రదించింది.



మండలంలోని 56 డిపోల వివరాలతో తెల్లకాగితంపై డబ్బుల వివరాలు రాసిన దృశ్యం

అయితే ఆయన స్పందించకుండా మీరు ఒకసారి ఆఫీసుకు రండి మాట్లాడదాం...అని ఫోన్ కట్ చేసేశారు.

దర్యాప్తు చేయిస్తాం

డీలర్ల నుంచి డబ్బుల వసూలు విషయాన్ని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి మోహనబాబు వద్ద 'సాక్షి' ప్రస్తావించింది. దీనికి ఆయన బదులిస్తూ ఈ అంశంపై ఏసీటీవోతో దర్యాప్తు చేయిస్తానని చెప్పారు.

1న ప్రాంగణ ఎంపికలు

శ్రీకాకుళం: స్థానిక శివాని డిగ్రీ కళాశాలలో సెప్టెంబర్ 1న హెటెరో ల్యాబ్స్, హెచ్ఆర్ స్క్వేర్ కన్సల్టెన్సీ ప్రాంగణ ఎంపికలు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ జీ అప్పలనాయుడు, వైస్ ప్రిన్సిపాల్ బీ శ్రీరాములు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ ప్రాంగణ ఎంపికకు బీఎస్సీ (కెమిస్ట్రీ), ఎంఎస్సీ (కెమిస్ట్రీ) పూర్తి చేసిన విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు. 20 నుంచి 28 ఏళ్లలోపు పురుష అభ్యర్థులు మాత్రమే అర్హులని, రెజ్యూమ్, సర్టిఫికెట్లతో హాజరు కావాలని కోరారు. పూర్తి వివరాలకు 9885787887, 7731091000 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

ఉపకార వేతనాలకు దరఖాస్తుల ఆహ్వానం

శ్రీకాకుళం: 2017–18 సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం ద్వారా మైనార్టీ (ముస్లిం, క్రైస్తవులు, సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్సీలు) విద్యార్థులకు ప్రీ మెట్రిక్/పోస్ట్‌మెట్రిక్ / మెరిట్ కమ్ మీన్స్ ఉపకార వేతనాల మంజూరుకు దరఖాస్తులు చేసుకోవాలని మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ జిల్లా కార్యనిర్వాహక సంచాలకులు ఎండీ షంషుద్దీన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునేందుకు సెప్టెంబర్ 30వ తేదీ, రెన్యువల్ కోసం ఈ నెల 31వరకు పొడిగించినట్లు పేర్కొన్నారు. మార్కుల జాబితా (50 శాతం), స్టూడెంట్ బ్యాంకు పాస్ పుస్తకం జిరాక్సు, స్టడీ సర్టిఫికేట్, ఆధార్, నివాసిత ధ్రువీకరణ పత్రం, స్టూడెంట్ సెల్ నంబర్, ఫొటో, పాఠశాల ఫీజు రసీదు, సంబంధిత పత్రాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. వివరాలకు 08922–230250 / 98499 01160 సంప్రదించాలని తెలిపారు.

'రైతే' రారాజు

పాతశ్రీకాకుళం :

రైతును రారాజును చేయాలనేది ప్రభుత్వ సంకల్పమని ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో సంకల్ప సే సిద్ధి (సంకల్పంతోనే సాకారం) అనే కార్యక్రమాన్ని నైరా వ్యవసాయ కళాశాలలో బుధవారం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా ఆయన విచ్చేసి వ్యవసాయం, అనుబంధ శాఖల ప్రదర్శనను తిలకించారు. అనంతరం మాట్లాడుతూ నవ భారతం చూడాలనేది ప్రధానమంత్రి నరేంద్రమోదీ సంకల్పమన్నారు. రైతును రారాజును చేయాలని, రైతు లేనిదే మనకు తిండిలేదన్నారు. మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జై జవాన్, జైకిసాన్ అనే నినాదాన్ని ఈ సందర్భంగా వినిపించారు. 2022 కల్లా రైతు ఆదాయం రెట్టింపు కావాలని తెలిపారు. రైతులకు 99 పథకాలు అమలు చేయాలనే ఉద్దేశంలో భాగంగా బీమా, సాగునీరు, రుణాలు, విత్తనాలు వంటి 21 పథకాలను ఇప్పటికే అమలు చేస్తున్నట్లు వివరించారు. వ్యవసాయ శాఖ అసోసియేట్ డైరెక్టరు డాక్టర్ కే అంకయ్య మాట్లాడుతూ వ్యవసాయ కళాశాలలో విద్యార్థులు ఆర్థిక స్వావలంబన సాధించే దిశగా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఇక్కడ రూ.2 కోట్లతో కింజరాపు ఎర్రంనాయుడు పేరిట స్టేడియం నిర్మాణానికి ఎంపీ సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ రైతుకు గిట్టుబాటు ధర కల్పించాల్సిన అవసరముందని, రాయలసీమ జిల్లాలకు ఇస్తున్న విధంగా రాయితీలు శ్రీకాకుళం జిల్లాకు మంజూరు చేయాలని కోరారు. ముందుగా సంకల్పంతోనే సాకారం కరపత్రాన్ని, ఉద్యానవన పంటల చార్టును విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల బోర్డు సభ్యులు చాపర గణపతిరావు, శ్రీకాకుళం ఎంపీపీ గొండు జగపతి, ఆమదాలవలస మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత, వ్యవసాయశాఖ సంయుక్త సంచాలకులు జీ రామారావు, పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు ఎం వెంకటేశ్వర్లు, ఆత్మ పీడీ డీ ప్రమీల, మత్స్యశాఖ ఉప సంచాలకులు ఎంఏ రహీమ్, సెరీకల్చర్ సహాయ సంచాలకులు కే సత్యారావు, ఎంపీఎంఐపీ పీడీ ఏవీఎస్ జమదాగ్ని పాల్గొన్నారు.

• ఎంపీ రామ్మోహన్ నాయుడు



కరపత్రం చదివి వినిపిస్తున్న ఎంపీ



పాల్గొన్న సిబ్బంది, రైతులు

పర్యాటక దినోత్సవ పోటీలకు గడువు పెంపు

ఎచ్చెర్ల క్యాంపస్: పర్యాటక దినోత్సవ పోటీలకు నామినీల స్వీకరణ గడువు ఈ నెల 30 నుంచి సెప్టెంబరు 4వతేదీ వరకు పొడిగించినట్లు నిర్వహణ జిల్లా కన్వీనర్, డాక్టరు బీఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం పరీక్షల నిర్వహణ డీన్ ప్రొఫెసర్ తమ్మినేని కామరాజు తెలిపారు. వర్సిటీలో బుధవారం ఆయన మాట్లాడుతూ శ్రీకాకుళం పురుషుల ప్రభుత్వ కళాశాలలో సెప్టెంబర్ 7న జిల్లా స్థాయి పోటీలు ఉంటాయన్నారు. చిత్రలేఖనం, పేపర్ ప్రజెంటేషన్, ఫొటో ప్రదర్శన, వంటి అంశాలపై పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. నేరుగా నామినీల దరఖాస్తులు డాక్టరు బీఆర్ఏయూకు అందజేయాలని, లేదా డబ్ల్యూ.డబ్ల్యూ.డబ్ల్యూ. ఆంధ్రాయూనివర్సిటీ. ఈడీయూ. ఇన్ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. జిల్లా స్థాయిలో ప్రతిభ చూపిన విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు.

ఆర్మీ ఎంపికకు ఉచిత శిక్షణ



యువతకు దారుఢ్య పరీక్షలు చేస్తున్న దృశ్యం

పాలకొండ రూరల్: విజయనగరం జిల్లాలో అక్టోబర్ 6 నుంచి 17 వరకు జరగనున్న ఆర్మీ ఎంపికకు అర్హత గల యువతకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు సెట్‌శ్రీ సీఈవో బీవీ ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు పాలకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడా ప్రాంగణంలో బుధవారం ఔత్సాహిక అభ్యర్థులను ఎంపిక చేశారు. పాలకొండ సబ్ డివిజన్ పరిధిలో 13 మండలాలు, పాలకొండ నగర పంచాయతీ, రాజాం మున్సిపాలిటీ నుంచి ఈ ఎంపికకు దాదాపు ఆరు వందల మంది యువత హాజరయ్యారు. వారికి శారీర దారుఢ్య పరీక్షలు నిర్వహించి 420 మందిని ఎంపిక చేశారు. వీరికి జిల్లాలో ఎచ్చెర్లలో పోలీస్ శాఖ ద్వారా తర్ఫీదు అందిస్తారని పాలకొండ ఎస్ఐ ఎం చంద్రమౌళి తెలిపారు. ఈ ఎంపికలకు పీసీ జనార్ధనరావు సహకరించారు.

జెమ్స్‌లో పారామెడికల్ కోర్సులు

పాతశ్రీకాకుళం: జెమ్స్ ఆస్పత్రి క్యాంపస్‌లో 12 పారామెడికల్ కోర్సులను ప్రారంభించుటకు అనుమతులు లభించినట్లు బొల్లినేని మెడిస్కిల్స్ సెంటర్ హెడ్ సీహెచ్ నాగేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా డీఎంఎల్‌టీ, డీడీఆర్‌ఏ, డీవోఎం, డీవోఏ, డీఏహెచ్, డీఎంఎస్‌టీ, డీఏఎన్ఎస్, డీఈసీజీ, డీసీఏ ఆర్‌డీఐవో కోర్సుల్లో ప్రవేశాలకు ఫీజు రీయింబర్సుమెంట్ సదుపాయం ఉంటుందని సూచించారు. వీటితోపాటు నాలుగు నెలలు మెడికల్ కోచింగ్‌లో ఉచితంగా శిక్షణ ఇవ్వనన్నట్లు తెలిపారు. ఈ కోర్సుల్లో ప్రవేశానికి బీఎస్సీ, బీ ఫార్మసీ, ఎం ఫార్మసీ, ఎమ్మెస్సీ విద్యార్థులు అర్హులని, ఉచిత వసతి, భోజన సదుపాయం కల్పించనున్నట్లు పేర్కొన్నారు. వచ్చే నెల 5వతేదీ లోగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. వివరాలకు 7680945357 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

• తాలాడపై మళ్లీ పోలీసుల నిఘా
• ఆందోళనలో మాజీ నేరస్తుల కుటుంబాలు • మంగళవారం రాత్రి జరిగిన ఘటనతో ఉలికిపాటు

మాయని మచ్చ తీరని వేదన..!


కాళ్లపై గాయాలతో కుప్పిలి గురువులు


ఆందోళనలో తాలాడ మాజీ నేరస్తుల కుటుంబీకులు

రాజాం :

వారంతా ఒకప్పుడు ఆర్థికంగా ఇబ్బందులు పడిన కుటుంబాలు. వీరి తాతలు, తండ్రులు కొంతమంది దొంగతనాలకు పాల్పడ్డారు. దీంతో వారి వారసులపై మాజీ నేరస్తుల కుటుంబాలకు చెందిన వ్యక్తులుగా ముద్ర పడింది. ఆ ముద్రను చెరుపుకునేందుకు వీరంతా తమ తీరును, నడవడిని మార్చుకుంటూ వస్తున్నారు. 15 ఏళ్లుగా గ్రామంలో ఒకరిద్దరు మినహా మిగిలిన వారెవరిపై కూడా కేసులు లేవు. అయినప్పటికీ ప్రతి రోజూ రాత్రి సమయాల్లో పోలీసుల బీటు హాజరు ఉంటుంది. ఏడేళ్ల కిందట సంతకవిటి పోలీస్‌స్టేషన్ ఎస్‌ఐగా వచ్చిన భవానీప్రసాద్ వీరి సమస్య తెలుసుకుని ప్రత్యేక దృష్టి సారించారు. బ్యాంకులు ద్వారా రుణాలు ఇప్పించి ఆర్థిక భరోసా కల్పించారు. ఇప్పుడిప్పుడే ఈ కుటుంబాల చెందిన యువతీ యువకులు ఉన్నత చదువులు అభ్యసిస్తున్నారు. అలా ప్రశాంతంగా ఉన్న ఈ కుటుంబాల్లో మళ్లీ అలజడి ఏర్పడింది. మంగళవారం రాత్రి పోలీసులు వ్యవహరించిన తీరుతో గ్రామస్తులు తీవ్ర మానసిక క్షోభ అనుభవిస్తున్నారు. గత ముద్ర మళ్లీ తమపై పడుతుందేమోనని భయపడుతున్నారు. ఇదీ సంతకవిటి మండలంలోని తాలాడ గ్రామంలో రెల్లివీధిలో మాజీ నేరస్తుల కుటుంబాలు అనుభవిస్తున్న క్షోభ.

మంగళవారం రాత్రి అలజడి..

తాలాడ గ్రామంలోకి మంగళవారం అర్ధరాత్రి శ్రీకాకుళంకు చెందిన సీసీఎస్ పోలీసులు వచ్చారు. రెల్లివీధిలో నివాసముంటున్న కుప్పిలి మురళి, కుప్పిలి సూర్యనారాయణలతో పాటు కుప్పిలి శ్రీకాంత్‌ను తమతో జిల్లా కేంద్రానికి తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. వీరు మొండికేయడంతో పాటు మిగిలిన వారు తాము ఎటువంటి నేరం చేయలేదని అడ్డుతగలడంతో వివాదం పెద్దదైంది. ఈ వివాదంలో శ్రీకాంత్ తండ్రి కుప్పిలి గురువులుతో పాటు మురళి కుమార్తెలకు గాయాలయ్యాయి. కొంతమంది యువకులు కలుగుజేసుకుని సంతకవిటి పోలీసులకు ఫిర్యాదుచేశారు. పోలీసులు వీరు గ్రామాల్లోనే ఉన్నారని చెప్పడంతో మురళీ, సూర్యనారాయణలను వదిలేసిన పోలీసులు శ్రీకాంత్‌ను మాత్రం తీసుకెళ్లారు. రెండు రోజుల కిందట హైదరాబాద్‌లో ఉంటున్న శ్రీకాంత్ సోదరుడు అశోక్ వినాయకచవితి ఉత్సవాలకు గ్రామానికి వచ్చాడని, ఇక్కడ నుంచి బొద్దూరు వెళ్తుండగా ఆయనను తీసుకెళ్లిపోయారని, ఇప్పుడు బలిజిపేటలో చదువుతున్న శ్రీకాంత్ ఇంటికి వస్తే అతనిని కూడా తీసుకెళ్లారని తల్లిదండ్రులు గురువులు, సన్యాసమ్మలు బోరున విలపిస్తున్నారు.

ఆందోళనలో గ్రామస్తులు..

పోలీసులు మళ్లీ గ్రామస్తులను తీసుకెళ్లడంపై మాజీ నేరస్తుల కుటుంబాలకు చెందిన వీరంతా ఆందోళన వ్యక్తం చేశారు. మీడియాను గ్రామానికి పిలిచి తమ సమస్యను వివరించి బోరుమన్నారు. గ్రామంలో ఎవరిపైనా అనుమానాలు లేవని, అయినప్పటికీ మాజీ నేరస్తులుగా ఉత్తుత్తినే ముద్ర పడిన తమపై ప్రతి రోజు బీటు ఉందని, ఇంతవరకూ ఎటువంటి కేసు నమోదుకాలేదని బాధితులు కుప్పిలి మురళీ, కుప్పిలి సూర్యనారాయణలు వాపోయారు. ఇప్పుడిప్పుడే పిల్లలు చదువుతూ ఉద్యోగాలు చేసుకుంటున్నారని, జిల్లా సీసీఎస్ పోలీసులు తమపై వేధింపులకు పాల్పడి, బలవంతంగా నేరం ఒప్పుకోవాలని డిమాండ్ చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికే తమ పిల్లలకు పెళ్లి సంబంధాలు రావడంలేదని, బయటకు వెళ్లేందుకు స్థానిక పోలీసులు అనుమతులు ఇవ్వకపోవడంతో గ్రామంలోనే బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఆస్పత్రులకు కూడా వెళ్తే రాత్రిల్లు అక్కడ ఉండేందుకు అనుమతి లేదని, ఇంటికి వచ్చి ఇక్కడ పోలీసులకు బీట్ హాజరు ఇస్తున్నామని చెప్పారు. ఇంతజరుగుతున్నా తమపై వేధింపులకు ఒకరిద్దరు పోలీసులే కారణమని, ఉన్నతాధికారులను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. విద్యార్థులను, గొర్రెల కాపరులును తీసుకెళ్లడం సరికాదని చెబుతున్నారు.

నా పిల్లలు ఏమయ్యారు..



నా ఇద్దరు పిల్లలను పోలీసులు పట్టుకుపోయారు. ఒకరు హైదరాబాద్‌లో రెస్టారెంట్‌లో పనిచేస్తుండగా మరొకరు బలిజిపేటలో పదో తరగతి చదువుతున్నాడు. మా పిల్లలను పోలీసులు పట్టుకెళ్లడం అవమానకరంగా ఉంది. మాపై ఇలాంటి వేధింపులు తగవు.

– కుప్పిలి సన్యాసమ్మ, తాలాడ

15 ఏళ్లుగా ఒక్క కేసూ లేదు..



గత 15 ఏళ్లుగా నాపై బీట్ పహారా ఉంది. ఒక్క కేసు కూడా నమోదుకాలేదు. కానీ నన్ను మాజీ నేరస్తునిగా పరిగణించిమమ్మల్ని హింసిస్తున్నారు. ఒకరిద్దరు పోలీసులు కారణంగానే ఈ పరిస్థితి ఉంది. ఎక్కడ దొంగతనం జరిగినా మాపైనే నేరం మోపే ప్రయత్నం చేస్తున్నారు. నేను వార్డు మెంబర్‌గా పోటీ కూడా చేశాను.

– కుప్పిలి మురళి, తాలాడ.

ఏ తప్పూ చేయకుండానే..



మండలంలో రైతులు, గ్రామంలో పెద్దలు మమ్మల్ని ఎంతో ఆదరిస్తున్నారు. ఇతర ప్రాంతాల పెళ్లిళ్లకు కూడా వెళ్లడంలేదు. స్థానికంగా పోలీసులు కూడా ప్రతిరోజు బీట్ కాస్తున్నారు. అయినా మాపై పోలీస్ ఉన్నతాధికారులు వేధింపులు చేస్తున్నారు. దీంతో ఏమిచేయాలో అర్థం కావడంలేదు. వేసవిలో పొట్టకూటి కోసం బయటకు వెళ్లాం.

– కుప్పిలి సూర్యనారాయణ, తాలాడ.

అనుమానం వల్లే..



తాలాడ మాజీ నేరస్తుల కుటుంబాల్లో మార్పు వచ్చింది. అయితే ఎక్కడైనా దొంగతనం జరిగితే ఇక్కడ వారిపై అనుమానాలు వస్తున్నాయి. పోలీసులు తీసుకెళ్లి విచారణ చేసి వదిలేస్తున్నారు. ఇక్కడ అనుమానిత వ్యక్తులపై బీట్ హాజరు ఉంది. వేసవిలో ఒకరిద్దరు 40 రోజుల పాటు గ్రామంలో లేరు. దీంతో ఈ గ్రామంపై అనుమానం వచ్చింది. పరిశీలన అనంతరం వదిలిపెట్టారు.

– ఎస్. చిరంజీవి, ఎస్‌ఐ, సంతకవిటి.

ద్విచక్రవాహన యజమాని అరెస్టు

శ్రీకాకుళం సిటీ: నగరంలోని రామలక్ష్మణ జంక్షన్ సమీపంలో రాజాచికెన్ సెంటర్ వద్ద ఈ నెల 27న ద్విచక్రవాహనాన్ని నడుపుతూ ఓ మైనర్ కొత్తూరు మండలం లబ్బ గ్రామానికి చెందిన జామి శశిభూషణరావుకు వెనుక నుంచి ఢీకొట్టాడు. ఈ ఘటనలో శశిభూషణరావు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడని ట్రాఫిక్ డీఎస్పీ సీహెచ్ పెంటారావు తెలిపారు. ఇందుకు కారణమైన మైనర్‌ను త్వరలోనే జువైనల్ హోంకు పంపిస్తామన్నారు. ఇందిరానగర్ కాలనీకి చెందిన ద్విచక్ర వాహన యజమానురాలు యాగాటి రాంబాయిని బుధవారం అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచామని డీఎస్పీ తెలిపారు.

విద్యార్థిని మృతి కేసులో వ్యక్తి అరెస్టు

పాతపట్నం: మండలంలోని పెద్దలోగిడి ఎస్టీ కాలనీకి చెందిన ఇంటర్ విద్యార్థిని అగదల పార్వతి (17) మృతి కేసులో గంగువాడ గ్రామానికి చెందిన బాలి రాజారావు అలియాస్ బుజ్జిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించామని ఎస్‌ఐ ఎం.హరికృష్ణ బుధవారం తెలిపారు. ఎస్‌ఐ తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 22న లాబర, పెద్దలోగిడి మామిడితోటలో పార్వతి మృతదేహం అనుమానాస్పద స్థితిలో లభ్యమైంది. రాజారావు, పార్వతి ప్రేమించుకున్నారు. పెళ్లిచేసుకోమని రాజారావును అడగడంతో నిరాకరించడంతో పాటు వేధింపులకు పాల్పడ్డాడు. దీంతో మనస్థాపం చెందిన పార్వతి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఇందుకు కారకుడైన రాజారావును అరెస్టు చేసి బుధవారం శ్రీకాకుళం కోర్టులో ప్రవేశపెట్టామని ఎస్‌ఐ తెలిపారు.

డిజిటల్ మార్కెటింగ్‌లో అవకాశాల వెల్లువ

• బీఆర్ఏయూ ఎగ్జామినేషన్స్ డీన్ ప్రొఫెసర్ కామరాజు
• గాయత్రీ కళాశాలలో మూడు రోజుల వర్క్‌షాప్ ప్రారంభం

శ్రీకాకుళం న్యూకాలనీ:

ఇంటర్నెట్ ద్వారా డిజిటల్ మార్కెటింగ్‌తో లక్షలాది ఉద్యోగాల భర్తీకి అవకాశం ఉందని డాక్టర్ బీ.ఆర్.అంబేడ్కర్ యూనివర్సిటీ ఎగ్జామినేషన్స్ డీన్, వాణిజ్య విభాగం ప్రొఫెసర్ తమ్మినేని కామరాజు అన్నారు. మునసబ్‌పేటలోని గాయత్రీ పీజీ కళాశాలలో కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో మూడు రోజుల వర్క్‌షాప్ బుధవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రస్తుతం సుమారు 30 కోట్ల జనాభా అంతర్జాలంతో మమేకమై ఉన్నారని పేర్కొన్నారు. డిజిటల్ మార్కెటింగ్ ద్వారా సేవలు మరింత చేరువకానున్నాయని చెప్పారు. ఉత్తరాంధ్రలో డిజిటల్ మార్కెటింగ్‌పై మొట్టమొదటిసారిగా గాయిత్రి కళాశాలలో వర్క్‌షాప్ నిర్వహించడం అభినందనీయమన్నారు. గూగుల్ యాడ్ వర్డ్స్ అధికారిక శిక్షకుడు సునీల్ బిస్నోయ్ మాట్లాడుతూ డిజిటల్ మార్కెటింగ్‌లో ఉన్న ప్రయోజనాలను వివరిస్తూ విద్యార్థులకు మెలకువలు నేర్పించారు. కార్యక్రమ ముఖ్య కార్యనిర్వాహణాధికారి, మేనేజ్‌మెంట్ విభాగాధిపతి వంగా మహేష్ మాట్లాడుతూ కళాశాలలో డిజిటల్ మార్కెటింగ్‌పై శిక్షణ, నైపుణ్యం కోసం అధ్యాపకులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. వ్యాపార, పరిశ్రమలకు డిజిటల్ మార్కెటింగ్ సేవలు ఎంతగానో దోహదపడతాయన్నారు. గురజాడ విద్యాసంస్థల అధినేత జి.వి.స్వామినాయుడు, కరస్పాండెంట్ అంబటి రంగారావు, ప్రిన్సిపాల్ పులఖండం శ్రీనివాసరావులు మాట్లాడుతూ వర్క్‌షాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పొన్నాన సీతారామునాయుడు, టి.బాలాజీ, ఎం.వి.రమేష్, ఎన్.మధు, పి.గీత, కె.విద్యాసాగర్, ఎస్.జగదీశ్వరరావు, కె.రవికుమార్, ధనలక్ష్మి, పావని, రమేష్‌శర్మతో పాటు ఎంబీఏ, బీబీఎం, బీకాం కోర్సులకు చెందిన 80 మంది విద్యార్థులు పాల్గొన్నారు.


బీబీఎం విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేస్తున్న కామరాజు

మధ్యాహ్న భోజన నిర్వహణను ప్రైవేటుపరం చేయవద్దు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం నిర్వహణను ప్రైవేటుపరం చేయవద్దని ఆంధ్రప్రదేశ్ మధ్యాహ్న భోజన పథక, కార్మిక సంఘం రాష్ట్ర నాయకుడు మురళీధరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.సత్యనారాయణ కోరారు. బుధవారం కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వంటకు వంట పాత్రలు లేని సమయంలో నిర్వాహకులు ఇళ్ల వద్ద నుంచే పాత్రలు తీసుకొచ్చి వంట చేశారని, ఇప్పుడు ప్రభుత్వానికి అనుకూలంగా ఉండే సంస్థలకు నిర్వహణ బాధ్యతలు అప్పగించాలని భావించడం అన్యాయమన్నారు. భోజన నిర్వాహకులను యథావిధిగా కొనసాగించకపోతే ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. వంట నిర్వాహకుల సమస్యలు పరిష్కరించడంతో పాటు పాఠశాలల్లో వంటగదులు నిర్మించాలని వారు డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమంలో మధ్యాహ్న భోజన నిర్వాహకులు పాల్గొన్నారు.

1న మిలీనియం మార్చ్

• విజయవంతం చేయాలని ఏపీ ఎన్‌జీఓ రాష్ట్ర సహాధ్యక్షుడు చౌదరి పిలుపు

శ్రీకాకుళం అర్బన్: కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దు చేయాలని కోరుతూ రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు సెప్టెంబరు 1న నిర్వహించనున్న మిలీనియం మార్చ్ ర్యాలీని విజయవంతం చేయాలని ఏపీ ఎన్‌జీఓ సంఘం రాష్ట్ర సహాధ్యక్షుడు చౌదరి పురుషోత్తమనాయుడు పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ర్యాలీకి జిల్లా నుంచి అధిక సంఖ్యలో సీపీఎస్, ఓపీఎస్ ఉద్యోగులంతా పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా జేఏసీ చైర్మన్, ఏపీ ఎన్‌జీవో సంఘం జిల్లా అధ్యక్షుడు హనుమంతు సాయిరాం, కార్యదర్శి చల్లా శ్రీనివాసరావులు కోరారు.



ఎచ్చెర్ల క్యాంపస్:

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయంలో మొదటిసారి స్నాతకోత్సవం నిర్వహించడానికి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. వర్సిటీ 2008 జూన్ 25న ఏర్పాటైంది. జిల్లాలోని డిగ్రీ, పీజీ, బీఎడ్ ఇలా ఆంధ్రా యూనివర్సిటీ అఫిలియేషన్ కళాశాలల నిర్వహణ 2010లో వర్సిటీకి అప్పగించారు. 2014లో మొదటి డిగ్రీ బ్యాచ్, 2013లో మొదటి పీజీ బ్యాచ్‌లు రిలీవ్ అయ్యాయి. అయితే మొదటిసారి ఒరిజినల్ డిగ్రీలను స్నాతకోత్సవం నిర్వహించి అందజేయాలని వర్సిటీ అధికారులు భావిస్తున్నారు. గవర్నర్ ముఖ్య అతిథిగా ప్రతిష్టాత్మకంగా స్నాతకోత్సవం నిర్వహించడానికి ప్రణాళికలు రచిస్తున్నారు. వేడుకకు వీలుంటే గవర్నర్ వస్తారు. లేదంటే వర్సిటీ స్థాయి అధికారులు, దేశంలో ఉన్న ప్రముఖులు హాజరవుతారు.

స్నాతకోత్సవానికి కసరత్తులు

- సెప్టెంబర్‌లో నిర్వహణకు యోచన
- గవర్నర్‌కు సమాచారం
- త్వరలో ఖరారు కానున్న తేదీ
- బీఆర్‌ఏయూలో ఇదే మొదటి స్నాతకోత్సవం

ఇదివరకే ప్రయత్నించినా..

వర్సిటీ మొదటి వీసీ ప్రొఫెసర్ ఎస్వీ సుధాకర్ స్నాతకోత్సవం నిర్వహించడానికి ప్రయత్నించినా సాధ్యం కాలేదు. మరోవైపు ఓడీ (ఒరిజనల్ ధ్రువీకరణ) పత్రాలు ఇవ్వకుండా, మార్కుల జాబితాలు, ప్రొవిజనల్స్ మాత్రమే అందజేసేవారు. విద్యార్థులు ఓడీల కోసం అందోళన చేశారు. మూడేళ్ల టెర్మ్ తర్వాత ఇన్‌చార్జిగా ఎక్కువ సమయం పనిచేసిన ప్రొఫెసర్ ఆర్‌జీబీ భగవత్ కుమార్ స్నాతకోత్సవంతో సంబంధం లేకుండా ఉత్తీర్ణత సాధించి ఆరు నెలలు పూర్తయిన విద్యార్థులకు ఒరిజనల్ ధ్రువ పత్రాలు ఇచ్చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం స్నాతకోత్సవంతో సంబంధం లేకుండా ఓడీలు అందజేస్తున్నారు. అయితే కొత్త యూనివర్సిటీ ఏర్పడి తొమ్మిదేళ్లు పూర్తవుతున్నా స్నాతకోత్స వం నిర్వహించని వైనంపై ఎన్నో విమర్శలు వచ్చాయి.

ప్రతిష్టాత్మకమే..

ప్రస్తుతం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయం ఇన్‌చార్జి వీసీ బాధ్యతలను జూలై 1న ఆంధ్రా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ గొల్లపల్లి నాగేశ్వరరావు స్వీకరించారు. ఉన్నత విద్యాశాఖ, ఉన్నత విద్యామండలి అధికారులతో మాట్లాడి స్నాతకోత్సవం నిర్వహించాలని నిర్ణయించారు. పూర్తిస్థాయిలో ఏర్పాట్ల ప్రణాళికతో గవర్నర్‌కు కూడా ప్రతిపాదనలు అందజేశారు.

- సెప్టెంబర్ 21, 22, 23 తేదీల్లో గవర్నర్ ఒక తేదీని ఖరారు చేయాల్సి ఉంటుంది.
- మరో పక్క స్నాతకోత్సవ నిర్వహణ నిర్ధారణ తర్వాతకాన్వకేషన్ నోటిఫికేషన్ జారీ చేశారు.
- ఓడీ కోసం విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.
- పీజీ, డిగ్రీ, పీహెచ్‌డీ ఇలా ఒరిజనల్ డిగ్రీ ధ్రువ పత్రాలు విద్యార్థులకు అందజేస్తారు.
- గవర్నర్‌తో పాటు, సమాజంలో ప్రముఖ వ్యక్తిని ఎంపిక చేస్తారు.
- స్నాతకోత్సవ సభ విద్యార్థులకు అనేక కొత్త విషయాలను చెబుతుంది.
- గవర్నర్ వంటి వారు వర్సిటీని సందర్శించటం వల్ల ఇంకొన్ని ప్రయోజనాలు, గుర్తింపు లభిస్తాయి.

కసరత్తులు

ప్రస్తుతం స్నాతకోత్సవం ఎలా నిర్వహించాలి, ఎక్కడ వేదిక ఏర్పాటు చేయాలి, ఎంత మంది విద్యార్థులు ఓడీలకు దరఖాస్తు చేసుకుంటారు అన్న అంశంపై అధికారులు కసరత్తు చేస్తున్నారు. మొత్తం వర్సిటీని స్నాత కోత్సవం సందర్భంగా అధునాతనంగా తీర్చిదిద్దాలని భావిస్తున్నారు. గతంలో అనేక సార్లు నిర్వహణ సాధ్యం కాకపోవడంతో ఈ సారి ఎలాగైనా వేడుక నిర్వహించాలని పట్టుదలతో ఉన్నారు. ఏయూ నిర్వహణ అనుభం ఉన్న వీసీ ఇక్కడ మొత్తం సమీక్షిస్తున్నారు. తన సమయంలో మొదటి స్నాత కోత్సవం నిర్వహించాలని ఏర్పాట్లు చురుగ్గా చేస్తున్నారు.

ప్రతిష్టాత్మకంగా..



డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయం ఏర్పాటై తొమ్మిదేళ్లు గడుస్తోంది. అయినా ఇంతవరకు మొదటి స్నాతకోత్సవం జరగలేదు. అందుకే ప్రతిష్టాత్మకంగా గుర్తుండేలా, రాష్ట్రంలో వర్సిటీకి గుర్తింపు వచ్చేలా స్నాతకోత్సవం నిర్వహించాలని లక్ష్యం నిర్దేశించుకున్నాం. పక్కాగా స్నాత కోత్సవం నిర్వహిస్తాం. త్వరలో తేదీ ఖరారు కానుంది. సెప్టెంబర్ 21, 22, 23 తేదీల్లో ఒక రోజు ఖరారు కానుంది. తేదీ ఖరారు అవ్వగానే పూర్తిస్థాయి ఏర్పాట్లు ప్రారంభిస్తాం. ఏటా స్నాత కోత్సవం నిర్వహణపై దృష్టి పెడతాం. ఓడీల దరఖాస్తుకు నోటిఫికేషన్ సైతం జారీ చేశాం. పతకాలు అందజేసేందుకు దాతలు సైతం ముందుకు వస్తున్నారు.

– ప్రొఫెసర్ గుంట తలసీరావు, రిజస్ట్రార్, బీఆర్‌ఏయూ

పరుగు



కాశీబుగ్గ:


అతని నేపథ్యం పేదరికం. కానీ అతని ఆసక్తిని ఆ శక్తీ అడ్డుకోలేకపోయింది. పుట్టి పెరిగిందీ చిన్న ఊరు. కానీ విశ్వాన్ని జయించాలనే కోరిక ఆ కాళ్లకు పరుగు నేర్పింది. సౌకర్యాలూ అంతంత మాత్రమే.. కానీ సంకల్పం మాత్రం గెలుపు వెనుక పరుగులు పెట్టేలా అతడిని ప్రోత్సహిస్తోంది. పరుగు పోటీల్లో రాష్ట్ర స్థాయి వరకు వెళ్లిన బ్రాహ్మణతర్లా కుర్రాడు పవన్‌కుమార్ జాతీయ స్థాయిలోనూ పతకాలను పట్టుకోవడానికి ఉవ్విళ్లూరుతున్నాడు. కాసింత సాయం అందితే పతకాల పంట పండిస్తానని నమ్మకంగా చెబుతున్నాడు.

పలాస మండలం బ్రాహ్మణతర్లాకు చెందిన పవన్‌కుమార్ పేద కుటుంబానికి చెందిన వాడు. చిన్ననాటి నుంచి చదువుతో పాటు క్రీడల్లో కూడా అద్భుత ప్రతిభ కనబరిచేవాడు. దీన్ని గుర్తించిన తల్లిదండ్రులు ఇప్పిలి రాజ్యలక్ష్మి, రామారావులు కూలి పని చేస్తూ, కష్టమైన పరిస్థితిలో ఉన్నప్పటికీ తమ కుమారుడు పవన్‌కుమార్‌ను నిత్యం ప్రోత్సహించేవారు. దీంతో పవన్‌కుమార్ పీఈటీ గోవింద్ వద్ద శిక్షణ పొంది పరుగులో పతకాల వేట మొదలు పెట్టాడు. ప్రస్తుతం పద్మలోచనం పీడీ వద్ద శిక్షణ పొందుతున్న పవన్ కుమార్ మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో పతకాలు సాధించాడు.

ప్రో
గోవింద్
గైన శిక్షణ అ
రుడు కూడా బాగా
టికీ ప్రస్తుతం పీడీ పద్మ
ణ పొందుతున్నాను. ప్రస్తు
బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ య
ర్సిటీలో ప్రథమ సంవత్సరం చ
న్నాను. ఎప్పటికైనా జాతీయ స్థాయి
వాలన్నదే నా లక్ష్యం. ఆర్మీ ఉద్యోగం స
కూడా నా లక్ష్యం.

- ఇప్పిలి పవన్‌కుమార్, బ్రాహ్మణతర్లా.

వాగు.. బహుబాగు!



వారం నుంచి కురుస్తున్న వర్షాలతో మండలంలో మనోహర దృశ్యాలు ఆవిష్కృతమవుతున్నాయి. నాగులవలస-వీఆర్ అగ్రహారం గ్రామాల మధ్య ఉన్న రావి చెరువు పూర్తిస్థాయిలో నిండి ఇలా పాల నురగలా ప్రవహిస్తోంది. - జి.సిగడాం

ఉడుం పట్టారు..!



జి.సిగడాం మండలం నాగులవలస-పెంట గ్రామాల మధ్యలోని ఓ రైతు పొలంలో బుధవారం నాలుగు అడుగుల ఉడుము కనిపించింది. ఇంత పొడవు గల ఉడుమును ఎప్పుడూ చూడకపోవడంతో స్థానికులు దీన్ని చూడడానికి తరలివచ్చారు. ఉడుము నాలుగు అడుగుల పొడవు ఉండడంతో పాటు మూడు కిలోల బరువుందని రైతులు తెలిపారు. - జి.సిగడాం



సీతాఫలం.. తింటే వదలం!

గిరిజన సీతాఫలాలు పలాస మార్కెట్‌లో సంద
చేస్తున్నాయి. సీజన్ కావడంతో మహేంద్ర గిరుల
తదితర ప్రాంతాల నుంచి వచ్చిన సీతాఫలాలు
దాన ప్రాంత వాసుల నోరూరిస్తున్నాయి. టన్ను
కొద్దీ ఫలాలను తీసుకువచ్చిన గిరిజనులు మానెల
సంచులతో విక్రయిస్తున్నారు. - కాశీబుగ్గ

ల వీరుడు

- పరుగులో రాణిస్తున్న పేదింటి యువకుడు
- రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరుస్తున్న బ్రాహ్మణతర్లా కుర్రాడు



తల్లిదండ్రుల ప్రోత్సాహం మరువలేనిది

పేద కుటుంబం అయినా మా తల్లిదండ్రుల
త్సాహం మరువలేనిది. మా కోచ్ పీఈటీ
మంచి పౌష్టికాహారం అందించి మెరు
అందించారు. సీనియర్ క్రీడాకా
సహకరించేవారు. ఇప్ప
లోచనం వద్ద శిక్ష
తం డాక్టర్
యూనివ
దువుతు
లో పాల్గొ
సంపాదించడం


సాధించిన పతకాలతో ఇప్పిలి పవన్‌కుమార్

సాధించిన విజయాలు

- 2011లో కాశీబుగ్గలో జరిగిన మొదటిసారి మండల స్థాయిలో 1500 మీటర్ల పరుగు పందెంలో ప్రథమస్థానం నిలవడంతో జిల్లాస్థాయికి ఎంపిక చేశారు. జిల్లా స్థాయిలో 1500 మీటర్ల పరుగు పందెంలో 6వ స్థానంలో నిలిచాడు.
- 2014–15 ఏడాదిలో ఇంటర్ స్కూల్ గేమ్స్‌లో కృష్ణా జిల్లా ఉయ్యూరులో జరిగిన 800 మీటర్ల పరుగు పందెంలో పాల్గొని అందులో 6వ స్థానంలో నిలిచాడు.
- 2015లో వైఎస్‌ఆర్ కడప జిల్లాలోని పొద్దుటూరులో జరిగిన క్రాస్ కంట్రీలో 11వ స్థానంలో నిలిచాడు.
- 2011లో కృష్ణా జిల్లాలోని మచిలీపట్నంలో జరిగిన క్రికెట్ టోర్నమెంట్ అండర్ 14లో పాల్గొన్నాడు.
- 2015లో శ్రీకాకుళంలో జరిగిన జిల్లాస్థాయిలో 1500 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానంలో నిలిచాడు.
- 2015లో పలాసలో జరిగిన 1500 మీటర్ల రాష్ట్ర స్థాయి పోటీలో తృతీయస్థానంలో నిలిచాడు.
- 2016లో వైఎస్‌ఆర్ కడప జిల్లాలో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ 800 మీటర్ల పరుగు పందెంలో 8వ స్థానంలో నిలిచాడు.
- 2016–17లో జరిగిన అండర్–19 స్కూల్ గేమ్స్‌లో, కర్నూలులో జరిగిన రాష్ట్రస్థాయి 1500 మీటర్ల పరుగు పందెంలో 9వ స్థానంలో నిలిచాడు.
- 2016లో మెళియాపుట్టిలో జరిగిన 400 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానంలో నిలిచాడు.
- 2017 అక్టోబరులో 9వ తేదీన కాకినాడలో జరిగిన ఆర్మీ రిక్రూట్‌మెంట్‌లో 1600 మీటర్ల పరుగులు పందెంలో 550 మందితో పోటీ పడి ప్రథమస్థానంలో నిలిచాడు.
- 2017లో బీఆర్ అంబేడ్కర్ జన్మదినోత్సవం సందర్భంగా జిల్లా పలాస రైల్వే ఎస్సీ, ఎస్టీ సంఘం వారు నిర్వహించిన 400 మీటర్ల పరుగులో ప్రథమ స్థానంలో నిలిచాడు.
- 2017లో జిల్లా స్థాయి 400 మీటర్ల పరుగులో తృతీయ స్థానంలో నిలిచాడు.
- ఈ ఏడాది జనవరి 12న జరిగిన యువశక్తి యూత్ అసోసియేషన్ గురుదాసుపురంలో 5 కిలోమీటర్ల పరుగు పందెంలో తృతీయ స్థానం సాధించాడు.



పచ్చని చెరువు!

మెళియాపుట్టిలోని ఓ చెరువు పచ్చగా కనిపిస్తూ ఆశ్చర్యపరుస్తోంది. సాగునీటి చెరువులో చెంచలకూర ఆకులు ఇలా వ్యాపించడంతో అచ్చం పొలంలాగానే కనిపిస్తూ అచ్చెరువొందిస్తోంది.

- మెళియాపుట్టి

ఇంకా నీటిలోనే..


భామిని: సింగిడి తంపరలో చెరువులా వరదనీరు


మందస: సునాముది గెడ్డ ప్రవాహం

భామిని: ఏజెన్సీలో వరద ముంపు ఇంకా కొనసాగుతోంది. భామిని మండల కేంద్రానికి సమీపంలోని కొండలోయగెడ్డ రిజర్వాయర్ పనులు పూర్తి కాక పోవడంతో కదంబర గెడ్డ, చీకటిలోయ గెడ్డల నుంచి వరద నీరు భామిని, లివిరి పంట భూములను ముంపునకు గురి చేస్తున్నాయి. దిమ్మిడిజోల సమీపంలోని నేల మట్ట రిజర్వాయర్ నుంచి కూడా వరదనీరు పొంగి వచ్చి సొలికిరి తంపరను ముంపునకు గురిచేస్తోందని స్థానికులంటున్నారు. మైదాన ప్రాంతాల్లోనూ ముంపు బారిన పడిన పొలాలు తేరుకోలేదు.


భామిని: ముంపులోనే కొనసాగుతున్న సొలికిరి పంట భూములు


సంతబొమ్మాళి: ముంపు పొలాలను పరిశీలిస్తున్న దృశ్యం

అటు ఆనందం...ఇటు విషాదం



సాదీలో పనుల్లేక రోడ్డుపాలైన బాధితులు(ఫైల్)

- ప్రభుత్వాన్ని వేడుకుంటున్న సౌదీ బాధితులు
- ఇంటికి చేరిన ఒమన్ బాధితులు

ఇచ్ఛాపురం రూరల్: తినడానికి తిండి లేదు.. ఉండటానికి గూడు కరువైంది.. రోడ్లపై దిక్కూమొక్కూ లేని దుస్థితిలో అనాధల్లా తిరుగాడుతూ దయ చూపాలంటూ.. ఓ వైపు సౌదీ బాధితులు వేడుకుంటుండగా, మరోవైపు పొట్టకూటి కోసం వెళ్లిన కొందరు బాధితులు ఒమన్(మస్కట్) నుంచి స్వగ్రామాలకు చేరుకోవడంతో వారి కుటుంబాలకు ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి.

ఆర్నెల్ల క్రితం ఒడిశా రాష్ట్రం గంజాం, జయంతిపురం గ్రామాల పరిధిలో యువకులతోపాటు జిల్లాకు చెందిన పది మంది బాధితులు గల్ఫ్‌లో చిక్కుకున్నారు. వారిలో జిల్లాకు చెందిన కిలుగు రామారావురెడ్డి (ఇచ్ఛాపురం మున్సిపాలిటీ బెల్లుపడ కాలనీ), దుంప బైరాగి (ఇచ్ఛాపురం మండలం తేలుకుంచి), దూపాన ప్రకాష్ రెడ్డి(కంచిలి మండలం అంపురం), కల్లేపల్లి కార్తీక్ (సోంపేట మండలం తాళభద్ర), రాజాం రామారావు (పూండి, తోటపల్లి), గౌరకల హేమా రావు(పూండి ముల్లారిపురం), బయా పెంటయ్య (భావన పాడు)తోపాటు ఆంధ్రా ఒడిషా సరిహద్దు గ్రామాలకు చెందిన మద్ది బృహస్పతి (ఒడిశా గుడ్డిపద్ర), కోళ హరికృష్ణ (ఒడిశా బొరివాడ), గణేష్ పాత్రో జంకల, శిలవలస గోపాల్, పూదరి శ్రీనివాస్, నీలమ్ రాజకుమార్, గలిపెల్లి మధు, సౌదా బత్తుల ఉమామహేశ్వరావు, ఉమాశంకర్ సాహూ, సిలవలస వాసుదేవ్, సుధామచంద్ర సాహూ, పెదిని తారేసు, పందిరి విజయ్‌కుమార్, లోచన బెహరా, ముడిలి ప్రహ్లాద్, సిలివలస గోపాల్, దకుయా గోవింద్ ఉన్నారు. వీరంతా రెండేళ్ల క్రితం ఒమన్ (మస్కట్) దేశం సొహర్‌కు ఉపాధి నిమిత్తం వెళ్లారు. వీరితోపాటు ఉభయాంధ్రులు వంద మంది, ఒడిశాకు చెందిన 70 మంది వరకు అక్కడ పనులు చేసేందుకు వెళ్లారు. అక్కడ తమ నైపుణ్యానికి తగ్గ పనుల్లేక పోవడంతో వారంతా సదరు కంపెనీలపై తిరగబడ్డారు. వీరిలో 170 మందిని సదరు కంపెనీ యజమానులు ఏదోరూపంలో ఇబ్బందులకు గురిచేసేవారు. ఈ మేరకు ఇండియా యాంబాసికి ఫిర్యాదు చేయడంతో వారందరినీ ఒకే తాటిపైకి తెచ్చారు. నెలల తరబడి చేసిన పనులకు జీతాలు ఇవ్వకపోవడంతో అర్ధాకలితో అలమటించారు. భారత ప్రభుత్వం చొరవ తీసుకుని విడతలు వారీగా మస్కట్‌లో ఉన్న తెలుగు వారిని స్వదేశం రప్పించే ఏర్పాట్లు చేసింది. దీంతో నెల రోజుల నుంచి దశలవారీగా ఇప్పటికి సుమారు 30 మంది వరకు తెలుగు రాష్ట్రాలకు చేరుకున్నట్లు బాధితులు తెలిపారు.

మా నాన్న కావాలి



మానాన్న మాకు కావాలి. మా అమ్మ రెండ్రోజుల నుంచి తిండి తినడం లేదంటూ తేలుకుంచి గ్రామానికి చెందిన దుంప బైరాగి కుమార్తెలు వసుంధర, మౌనిక రోదిస్తున్నారు. రెండుసార్లు సౌదీ వెళ్లిన అతడు గతేడాది డిసెంబరులో ఏజెంట్‌కు రూ. 80 వేల చెల్లించి మూడోసారి వెళ్లాడు. నాలుగు నెలల నుంచి ఇబ్బందులు పడుతున్నట్లు భార్యతో ఫోన్‌లో మాట్లాడాడు. అప్పట్నుంచి కుటుంబానికి కంటి మీద కునుకు లేకుండా పోయింది. ఇకనైనా ప్రభుత్వం స్పందించి స్వదేశానికి రప్పించాలని వేడుకుంటున్నారు.

– తమ కుమార్తెలతో దుంపా రాజేశ్వరి, తేలుకుంచి, ఇచ్ఛాపురం మండలం

చాలా ఆనందంగా ఉంది



రెండేళ్ల పాటు నేను ఒమన్‌లోనే ఉండిపోయా. అక్కడ నా కష్టాలు వర్ణణాతీతం. అక్కడ విషయాలు ఇంటికి చేరవేస్తే ఎక్కడ బెంగ పడతారోనని చెప్పలేదు. కొన్ని నెలల పాటు పసుపు అన్నం తిని బతికాం. మేము స్వదేశం వస్తున్నట్లు తెలుసుకున్న చిరంజీవి ట్రస్టు వెయ్యి రూపాయలు, ఇండియన్ ఎంబాసీ టిక్కెట్ తోపాటు ఒక్కొక్కరికి రూ. 15 వందల వరకు ఇచ్చారు. ఇచ్ఛాపురం మండలానికి చెందిన మేము ఏడుగురిమి ఇంటికి చేరడంతో మా కుటుంబ సభ్యుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.

– బచ్చు గురునాథం, బచ్చు పాపారావు, బచ్చు నరేంద్ర, బాధితులు, ఇచ్ఛాపురం మండలం

స్వదేశం వస్తాననుకోలేదు

నేను గతంలో పలుమార్లు మస్కట్ వెళ్లాను. రెండేళ్ల క్రితం వెళ్లేసరికి నా పనికి తగ్గ వేతనం లభించలేదు. దాంతో వారిపై తీవ్ర ఒత్తిడి తేవడంతో నన్ను పక్కన బెట్టారు. సుమారు నాకు కంపెనీ రూ. 10 లక్షల వరకు బకాయి పడింది. నా రోదన అక్కడ అరణ్య రోదనగానే మిగిలింది. మా ఇంటికి చేరుకోవడమే అంతిమ లక్ష్యంగా నిర్ణయించుకున్నా. దేవుడు దయవల్ల ఎట్టకేలకు ఇంటికి చేరుకున్నా. ఇండియన్ ఎంబాసీ నాకు రావాలసిన సొమ్ము ఇప్పిస్తామని మాట ఇచ్చింది.

– బచ్చు నేరేంద్ర, గల్ఫ్ బాధితుడు

రిటైల్ రంగంలో ఉచిత ఉపాధి శిక్షణ

సీతంపేట(విశాఖ ఉత్తర):

నిరుద్యోగ యు వతీ యువకులకు బ్యాంకింగ్, బీమా, కం ప్యూటర్స్, రిటైల్స్ రంగంలో ఉపాధి కోసం ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు బొనాంజ హ్యూ మన్ రిసోర్స్ సంస్థ ప్రాజెక్టు మేనేజర్ కె.శేఖర్ ఓ ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన దీన దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన పథకం ద్వారా యువతకు మూడు నెలల పాటు శిక్షణ అందించనున్నట్లు పేర్కొన్నారు. శిక్షణ సమయంలో ఉచిత హాస్టల్ సదుపాయం, యూనిఫారం, టీచింగ్ మెటీరియల్ ఇస్తామని తెలిపారు. శిక్షణ అనంతరం ఇన్సూరెన్స్, బ్యాంకింగ్, రిటైల్ రంగాల్లో ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. విశాఖపట్నం, శ్రీకాకుళం, పశ్చిమ గోదా వరి జిల్లాలకు చెందిన 18 నుంచి 35 ఏళ్ల లోపు వయసు గల టెన్త్, ఇంటర్, డిగ్రీ, పీజీ అభ్యర్థులకు ప్రాధాన్యమిస్తామన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు బీవీకే కళాశాల వద్ద గల బొనాంజా హ్యూమన్ రిసోర్స్‌కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు. అభ్యర్థులు తప్పనిసరిగా తెల్ల రేషన్‌కార్డు కలిగి ఉండాలని సూచించారు. ఆసక్తి గల వారు 99852 28575,70324 54555 నంబర్లను సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

హోంగార్డుకి ఆర్థికసాయం

శ్రీకాకుళం సిటీ: ఇటీవల పదవీవిరమణ పొందిన హోంగార్డు పి.మహేంద్రబాబుకు తోటి సహ ఉద్యోగులు వారి ఒక రోజు వేత నం రూ.2.38 లక్షలను ఎస్పీ సీఎం త్రివిక్రమవర్మ బుధవారం ఆయన చాంబర్‌లో అందజేశారు.

రెండు కేజీబీవీల్లోనే ఇంటర్

- నేటితో ముగియనున్న గడువు
- అయోమయంలో అధికారులు
- మంత్రుల నియోజకవర్గాల్లో ప్రారంభించాలని నిర్ణయం



జి.సిగడాం కేజీబీవీలో యోగా చేస్తున్న విద్యార్థినులు

శ్రీకాకుళం: జిల్లాలోని రెండు కేజీబీవీల్లో ఇంటర్ విద్యకు అనుమతిచ్చి, ఒక్కరోజు వ్యవధిలోనే ప్రవేశాలు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు అందడంతో అయోమయానికి గురవుతున్నారు. బుధవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్సులో ఆర్‌వీఎం రాష్ట్ర అధికారులు ఈ విషయం ప్రస్తావించడంతో అవాక్కవడం జిల్లా అధికారుల వంతైంది. వాస్తవానికి గతేడాదే ఇంటర్ విద్యను అన్ని కేజీబీవీల్లో ప్రారంభించాలని ప్రభుత్వం యోచించింది. దీనిపై సర్వేలు కూడా చేయించింది. ఆ సమయంలోనే ఇంటర్ విద్య ప్రారంభిస్తారని విద్యార్థినులు ఆశ పడ్డారు. అప్పట్లో అది అమలుకాకపోవడంతో ఈ ఏడాదైనా ప్రారంభిస్తారని అందరూ భావించారు. ఈ నేపథ్యంలో విద్యా సంవత్సరం ప్రారంభమై ఇప్పటికే మూడు నెలలు పూర్తికాగా అనూహ్యంగా ఎటువంటి సౌకర్యాలూ కల్పించకుండానే జిల్లాలో రెండు కేజీబీవీల్లో ఇంటర్‌ను ప్రారంభించాలని రాష్ట్ర అధికారులు ఆదేశించారు. దీనికి సంబంధించి మార్గదర్శకాలు విడుదల చేయకుండానే ప్రవేశాలు పూర్తి చేయాలని సూచించారు. ఏఏ గ్రూపులు ఉంటాయి, ఒక్కో గ్రూపులో ఎన్ని సీట్లు ఉంటాయన్నది కూడా స్పష్టంగా వివరించలేదు. అయితే నాలుగు గ్రూపుల్లో ఒక్కో గ్రూపునకు 50 సీట్లు ఉండవచ్చని అధికారులు భావిస్తున్నారు. ఇప్పటికే కేజీబీవీల్లో సరిపడే వసతి లేకపోవడంతో అద్దె భవనాలు తీసుకుని ఇంటర్మీడియట్ విద్యను ప్రారంభించాలని, అదనపు వసతి సమకూరిన తరువాత అక్కడికి మార్చవచ్చని యోచిస్తున్నారు. కాగా జిల్లాలోని కోటబొమ్మాళి, జి. సిగడాం కేజీబీవీల్లో ప్రస్తుతం ఇంటర్మీడియట్ విద్య ప్రారంభించాలని నిర్ణయించారు. తొలిదశగా ఏ సమస్యా లేకుండా ఉండేందుకుగాను ఇద్దరి మంత్రుల నియోజకవర్గాల్లో ఒక్కో కేజీబీవీని ప్రారంభించాలని ఆర్‌వీఎం అధికారులు నిశ్చయించారు. అయితే ఇంటర్ బోధనకు ప్రస్తుతం పనిచేస్తున్న సీఆర్‌టీలు చేసే అవకాశం లేకపోవడంతో సిబ్బంది, అధ్యాపకులను కూడా కాంట్రాక్టు పద్ధతిపై తీసుకోవాల్సి ఉంటుంది. ఈ తతంగమంతా పూర్తయ్యేసరికి మరో రెణ్నెళ్లు పట్టే అవకాశముంది. అప్పటికి విద్యా సంవత్సరం సగం పూర్తయ్యే పరిస్థితి కనిపిస్తోంది. ఇలా అకస్మాత్తుగా ఇంటర్ విద్యను ప్రవేశపెట్టడంపై సర్వత్రా ఆక్షేపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఈనెల 31వ తేదీ కల్లా ఇంటర్ ప్రవేశాలు అన్ని జూనియర్ కళాశాలల్లో పూర్తి చేయాల్సి ఉంది. ఇటువంటి నేపథ్యంలో కేజీబీవీల్లో 24 గంటల్లోగా ఎవరినీ ఎలా చేర్చాలన్నా దానిపై ఇక్కడ అధికారులు తలలు పట్టుకుంటున్నారు. ఈ సమస్యలను ఎలా అధిగమిస్తారో వేచి చూడాలి.



జి.సిగడాం కేజీబీవీ ఎదుట బోధన సిబ్బంది

మద్యాన్ని తరిమి కొట్టాలి

- ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు ప్రభావతి



దివంగత లక్ష్మి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం అర్బన్: మహిళలపై దాడులకు కారణమైన మద్యాన్ని తరిమి కొట్టాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) రాష్ట్ర అధ్యక్షురాలు బీ ప్రభావతి పిలుపునిచ్చారు. జిల్లా మహిళా సంఘం(ఐద్వా) మొదటి కార్యదర్శిగా మహిళల సమస్యలపై పోరాడిన వీ లక్ష్మి 26వ వర్ధంతి సందర్భంగా నగరంలోని ఎన్‌జీవో కార్యాలయంలో బుధవారం ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సభలో ప్రభావతి మాట్లాడుతూ మహిళలు వంటింటికే పరిమితం కావాలని డేరా బాబా వంటి దొంగ బాబాలు చెబుతున్నారని, ప్రస్తుతం కుటుంబంలో స్త్రీ బయట పనిచేయకుండా ఇల్లు గడిచే పరిస్థితి లేదని వాపోయారు. సమాజంలో స్త్రీలపై అనేక దాడులకు పాల్పడటానికి మూలం మద్యమేనని స్పష్టంచేశారు. అందువల్ల దాన్ని తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. అదే విధంగా మహిళా వ్యతిరేక ప్రభుత్వాలుగా కేంద్ర, రాష్ట్రం పనిచేస్తున్నాయన్నారు. మహిళా సంఘం జిల్లా కన్వీనర్ బీ లక్ష్మి మాట్లాడుతూ మహిళలపై దేశవ్యాప్తంగా కొనసాగుతున్న దాడుల్లో రాష్ట్రం రెండో స్థానంలో ఉండటం విచారకరమన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

ముగిసిన ఐసెట్ కౌన్సెలింగ్

ఎచ్చెర్ల క్యాంపస్: ఉన్నత విద్యా మండలి నోటిఫికేషన్ మేరకు నిర్వహించిన ఐసెట్ – 2017 కౌన్సెలింగ్ బుధవారంతో ముగిసింది. ఈ సందర్భంగా శ్రీకాకుళం పురుషుల పాలిటెక్నిక్ కళాశాల సహాయ కేంద్రంలో ధ్రువపత్రాల పరిశీలనకు చివరి రోజు నలుగురు విద్యార్థులే హాజరయ్యారు. అయితే మొదటి విడతలో 449, రెండో విడతలో 34, తుదివిడతలో ఆరుగురు విద్యార్థులు హాజరయ్యారు. ఆప్షన్ల ఎంపిక సైతం బుధవారంతో ముగిసింది. గురువారం సాయంత్రం కేటాయింపులు ప్రకటించనున్నారు. కౌన్సెలింగ్ ప్రక్రియను ప్రిన్సిపాల్ టీవీ రాజశేఖర్, అధ్యాపకులు డీ మురళీకృష్ణ పర్యవేక్షించారు.

మిలియన్ మార్చ్‌పై..

ఉక్కుపాదానికి సిద్ధం!

- ఉపాధ్యాయ సంఘ నేతలపై పోలీసుల కన్ను
- ఇప్పటికే పలు చోట్ల హెచ్చరికలు జారీ
- జిల్లా నుంచి 2800 మంది వెళతారని అంచనా
- అడ్డుకునేందుకు సర్కారు కుయుక్తులు

రాజాం:

కంట్రిబ్యూటరీ పింఛన్ స్కీం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1న విజయవాడలో నిర్వహిస్తున్న మిలియన్ మార్చ్‌ను అడ్డుకునేందుకు సర్కారు కుయుక్తులు పన్నుతోంది. ఇప్పటికే మండలాల వారీగా ఉపాధ్యాయుల వివరాలు సేకరించింది. సీపీఎస్ విధానం పరిధిలోకి వచ్చే ఉద్యోగులతోపాటు ఏపీసీపీఎస్‌ఈఏను నడుపుతున్న ఉద్యోగుల వివరాలు మండలాల వారీగా పోలీసులు సేకరించారు. పీఆర్‌టీయూ, ఏపీటీఎఫ్ తదితర సంఘాల నేతల వివరాలతో పాటు వారి కదలికలపై దృష్టిసారించారు. కొంతమంది ఉపాధ్యాయ సంఘ నేతలకు ఇది వరకే హెచ్చరికలు కూడా జారీచేసినట్లు తెలుస్తోంది. భారీగా నిర్వహించనున్న కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు సర్వశక్తులు ఒడ్డుతున్నట్లు సమాచారం.

జిల్లా నుంచి 2800 ఉద్యోగులు

మిలియన్ మార్చ్‌కు వెళ్లేందుకు ఇప్పటికే ఉద్యోగులు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు. ప్రతి మండలం నుంచి కనీసం 65 నుంచి 75 మంది బస్సులు, ట్రైన్‌లకు రిజర్వేషన్ చేయించుకున్నారు. వీరు కాకుండా అదనంగా వెళ్లే ఉద్యోగుల పరిస్థితి కూడా ఉంది. ఒక్క శ్రీకాకుళం నుంచే 2800 మందికి పైగా ఉద్యోగులు ఈ మిలియన్ మార్చ్‌కు వెళ్లనున్నట్లు సమాచారం. మిలియన్ మార్చ్ ముందురోజు ఆర్టీసీ సేవలను తగ్గించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నట్లు కూడా పలువురు ఉద్యోగులు ఆరోపిస్తున్నారు.



రాజాంలో సీపీఎస్‌కు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న ర్యాలీ(ఫైల్)

సీపీఎస్ అంటే..

2004 సెప్టెంబర్ 1న ప్రభుత్వం సీపీఎస్ విధానాన్ని అమలులోకి తీసుకొచ్చింది. రాష్ట్ర వ్యాప్తంగా 1.60 లక్షల మంది ఉద్యోగులు దీని పరిధిలోకి వస్తారు. ఈ పథకం పరిధిలో ఉన్న ప్రతి సీపీఎస్ ఉద్యోగి.. తన వేతనం నుంచి పదిశాతం నేషనల్ పింఛన్ స్కీంకు జమ చేయాలి. అంతే మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం కూడా కలిపి ఎన్ఎస్‌డీఎల్‌లో వివిధ సంస్థలతో కలసి ఉద్యోగుల సొమ్మును షేర్‌మార్కెట్‌లో పెట్టుబడిగా పెడుతుంది. దీని వల్ల ఈ సొమ్ముకు భద్రత ఉండదు. ఉద్యోగ విరమణ అనంతరం ఎంత పింఛన్ వస్తుందో గ్యారెంటీ లేదు. ఉద్యోగ విరమణ పొందిన అనంతరం ఉద్యోగికి కేవలం నెలకు రూ. 1150లు మాత్రమే వస్తుందని కొందరు చెబుతున్నారు. జీపీఎస్ పరిధిలో ఉండే ఉద్యోగులకు వర్తించే గ్రాట్యుటీ, పింఛన్, ఫ్యామిలీ పింఛన్ కమ్యూనికేషన్ వంటి సౌకర్యాలు కూడా ఈ ఉద్యోగులకు ఉండవు. దీంతో వీరంతా 1980 పింఛన్ విధానాన్ని అమలు చేయాలని ప్రస్తుతం సీపీఎస్‌లో ఉన్న ఉద్యోగులు కోరుతున్నారు.

గుర్తింపు లేని కళాశాలపై చర్యలు

- ఎంపీ రామ్మోహన్ నాయుడు
- నైరా విద్యార్థుల ధర్నాకు మద్దతు

పాతశ్రీకాకుళం: జీవో 64ను రద్దు చేయాలని నైరా వ్యవసాయ కళాశాల విద్యార్థులు కళాశాలలో బుధవారం ధర్నా నిర్వహించారు. వీరికి నైరా కళాశాలలో పనిచేస్తున్న ఉద్యోగులు, రైతులు మద్దతు పలికారు. జీవో 64ను రద్దు చేసి దాని స్థానంలో జీవో 16ను తీసుకురావాలని విద్యార్థులంతా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నైరా కళాశాలలో జరుగుతున్న సంకల్ప్‌సే సిద్ధి కార్యక్రమంలో పాల్గొనేందుకు ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు వచ్చారు. విద్యార్థుల ధర్నాకు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఐకార్ ప్రభుత్వ గుర్తింపు ఉన్న కళాశాల్లో చదువుతున్న విద్యార్థులు నష్టపోకూడదన్నారు. గత 25 రోజులుగా వ్యవసాయ కళాశాల విద్యార్థులంతా ధర్నా చేస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందని, విద్యార్థులకు న్యాయం చేకూరేలా గుర్తింపు లేని కళాశాలలపై చర్యలు తీసుకునేందుకు ఒక కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం విద్యార్థులంతా ఎంపీకి వినతిపత్రం అందజేశారు.

నిర్వాసితులకు బెయిల్.. మళ్లీ అరెస్టు

- 28 మందిని విడుదల చేసిన పోలీసులు
- పాత కేసులో అరెస్టు చేసి కోర్టుకు తరలింపు



పాతపట్నం: పాతపట్నం సబ్‌జైల్ నుంచి నిర్వాసితులను తీసుకువెళుతున్న పోలీసులు

హిరమండలం, పాతపట్నం: దుగ్గపురం రెవెన్యూ పరిధిలో జరిగిన అల్లర్లలో అరెస్టయి పాతపట్నం సబ్‌జైల్లో ఉంటున్న 49 మంది నిర్వాసితుల్లో హిరమండలం మండలానికి చెందిన పాడలి, దగ్గుపురం, చిన్నసంకిలి, గదబపేటకు చెందిన 28 మందికి బెయిల్ మంజూరైన ఆనందం అంతలోనే ఆవిరైంది. వీరికి బుధవారం శ్రీకాకుళం కోర్డు బెయిల్ ఇచ్చింది. దీంతో వీరంతా బయటకు వస్తారని కుటుంబసభ్యులు భావించారు. కానీ మరో కేసులో వీరందరినీ అరెస్టు చేసి సరుబుజ్జిలి స్టేషన్‌కు తరలించారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో అన్ని గ్రామాల నిర్వాసితులు తమ సమస్యలు పరిష్కరించాలంటూ ఆందోళనకు దిగి పలు చోట్ల జరిగిన సంఘటనలపై సరుబుజ్జిలి పోలీసులు అప్పట్లో కేసు నమోదు చేశారు.ఆ సమయంలో సోమా కంపెనీకి చెందిన వాహనాలు ధ్వంసం చేశారని వీరిపై కేసు నమోదు చేశారు. వీరందరినీ పాతపట్నం సబ్‌జైల్ నుంచి బుధవారం పాతపట్నం, ఆముదాలవస సీఐలు బీ.ఎస్.ఎస్.ప్రకాష్, నవీన్‌కుమార్‌లు మినీ బస్సులో కోటబొమ్మాళి కోర్టులో హాజరు పరచడానికి తీసుకువెళ్లారు. కోర్టుకు తీసుకువెళ్లిన నిర్వాసితుల్లో హిరమండలం మండలం పాడలికి చెందిన వై.తిరుపతిరావు, పి.నవీన్, టి.భాస్కరావు, పి.వెంకటరావు, పి.శ్రీరాములు, పి.కృష్ణమూర్తి, పి.వెంకటరావు, పి.శ్రీనివాసరావు, వై.ఉమరాజు, పి.శ్రీను, బి.రామారావు, వై.రాజేంద్ర, టి.శ్రీనివాసరావు, బి.శ్రీనివాసరావు, ఆర్.హరి; దగ్గుపురం గ్రామానికి చెందిన పి.రామస్వామి, బి.బీమరాజు, డి.నీలయ్య, పి.శాంతారావు, జె.తిరుపతిరావు, చిన్నసంకిలి గ్రామానికి చెందిన బి.సంతోష్, టి.భాస్కరరావు, టి.వెంకటరావు, జి.సంతోష్, టి.కృష్ణ, గదబపేటకు చెందిన బి.శంకరరావు, బి.ప్రశాంత్, కె.అప్పలరాజు ఉన్నారు. నిర్వాసితులను ఒక కేసుపై అరెస్టు చేసి జైల్ నుంచి బయటకు రాగానే మరో పాత కేసులో అరెసస్టుచేయడంతో నిర్వాసిత గ్రామాల్లో భయాందోళన నెలకొంది. పోలీసు అధికారుల చేస్తున్న చర్యలకు నిర్వాసితులు బిక్కు బిక్కు మంటూ గడుపుతున్నారు.

'జలసిరి'కి నాబార్డు నిధులు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): రాష్ట్రంలో ఎన్టీఆర్ జలసిరి ప్రాజెక్టుకు నాబార్డు నుంచి రూ.116.51కోట్ల రుణాన్ని మంజూరు చేసినట్లు నాబార్డు జిల్లా అభివృద్ధి అధికారి ఎం.డి. వాసుదేవన్ వెల్లడించారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. నాబార్డు గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి నిధి (ఆర్.ఐ.డి.ఎఫ్–23) కింద జలసిరి రెండవ దశకు ఈ నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ఈ ప్రాజెక్టులో భాగంగా రైతులకు బోరుబావుల నుంచి నీటిని పంప్ చేయడానికి సౌరవిద్యుత్ పంప్ సెట్లను అమరుస్తామన్నారు. దీంతో నిరంతరం సాగునీటి సరఫరా జరుగుతుందని, ప్రస్తుతం ఉన్న పంటల విస్తీర్ణం 150 నుంచి 200శాతానికి పెరిగే అవకాశం ఉంటుందని అంచనా వేశామన్నారు. ప్రాజెక్టులో భాగంగా జిల్లాలో 2,663 బోరు బావులకు సౌరవిద్యుత్ పంపులు ఏర్పాటు చేసేందుకు అవకాశం కలుగుతుందన్నారు. జిల్లాకు మొత్తం అంచనా వ్యయం కింద రూ.23.35కోట్లు అవసరం కాగా ఐడీఎఫ్ కింద రూ.17.13కోట్లు రుణంగా అందుతుందన్నారు.

భవన నిర్మాణ పనుల పరిశీలన

శ్రీకాకుళం సిటీ: నగరంలో రైతుబజారు సమీపంలో నిబంధనలకు విరుద్ధంగా భవనాన్ని నిర్మిస్తున్నారన్న సమాచారం మేరకు నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళికా విభాగం అధికారులు దేవ్‌కుమార్, ఎస్ మహంతి పాత్రో.. ఈ పనులను బుధవారం పరిశీలించారు. జీ–ప్లస్1 భవనానికి మాత్రమే అనుమతి ఉన్నప్పటికీ జీ–ప్లస్ 2లో ఎందుకు నిర్మించారని భవన యజమాని కూర్మాన శ్రీనివాసరావును నగరపాలక సంస్థ అధికారులు ప్రశ్నించారు. ఇరువర్గాల మధ్య కొద్దిసేపు వాగ్వాదం జరిగింది. సమాచారం అందుకున్న రెండోపట్టన ఏఎస్ఐ, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితి చక్కదిద్దారు.

నేడు ఇచ్ఛాపురంలో నవరత్నాల ప్రచార సభ

- ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త నర్తు రామారావు
- సభ నిర్వహణ స్థల ఏర్పాట్ల పరిశీలన


నవరత్నాల సభాస్థలిఏర్పాట్లు పరిశీలిస్తున్న నర్తు రామారావు, తదితరులు

కవిటి: వైఎస్సార్‌సీపీ ప్లీనరీలో అధినేత జగన్‌మోహన్ రెడ్డి ప్రకటించిన నవరత్న పథకాల ప్రచార భేరీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త నర్తు రామారావు పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని జాడుపుడిఆర్ఎస్‌లో ఈ సభ నిర్వహణ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా నర్తు రామారావు మాట్లాడుతూ.. గురువారం మధ్యాహ్నం 2 గంటలకు ఇచ్ఛాపురం నియోజకవర్గ విస్తృత స్థాయి ప్రచార ప్రణాళిక సభ ప్రారంభమవుతుందన్నారు. ఇందులో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మాన ప్రసాదరావు, జిల్లా పార్టీ అధ్యక్షురాలు రెడ్డి శాంతి, రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యుడు ధర్మాన కృష్ణదాస్, రాష్ట్రహైపవర్ కమిటీ సభ్యుడు తమ్మినేని సీతారాం, జిల్లా పరిశీలకులు మోషేన్‌రాజు, జిల్లాకు చెందిన వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలు, అన్ని నియోజకవర్గాల సమన్వయ కర్తలు, జిల్లా పార్టీ బాధ్యులు పాల్గొంటారని వెల్లడించారు. ఇందులో ఇచ్ఛాపురం మున్సిపాలిటీ, కవిటి, కంచిలి, సోంపేట, ఇచ్ఛాపురం మండలాల పార్టీ బూత్ కమి టీ సభ్యులు, పార్టీ బాధ్యులు, క్రియాశీల కార్యకర్తలు, ప్ర జలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ ప్రణాళికలో భాగంగా నవరత్నాల సభ, గడపగడపకు వైఎస్సార్, విజయ శంఖారావం కార్యక్రమాలను నిర్ణయించిన షెడ్యూల్ మేరకు ప్రతి పల్లెలో చేస్తామని రామారావు తెలిపారు. సభా స్థలిని పరిశీలించిన వారిలో పార్టీ నేతలు జిల్లా ప్రధానకార్యదర్శి పి.ఎం.తిలక్, మంగి గణపతి, కడియాల ప్రకాష్, బి.భాస్కరరావు, రజినీకుమార్ దొళాయి, కర్రి పొట్టెయ్య,మద్దిలి ఈశ్వరరావు, బి.తుంబయ్య, ప్రభాకర్‌రావు, దాసు, తులసయ్య పాల్గొని పర్యవేక్షించారు.

పింఛను, గ్రాట్యుటీ ఉత్తర్వుల అందజేత

శ్రీకాకుళం: మెళియాపుట్టి మండలం పెద్దమడి ప్రభుత్వ హైస్కూల్‌లో పీఈటీ (సీపీఎస్ ఉద్యోగి)గా పనిచేసి మృతిచెందిన కాళీప్రతాప్ కుటుంబానికి కుటుంబ పింఛను, గ్రాట్యుటీ ప్రభుత్వ ఉత్తర్వుల ప్రతిని బుధవారం అందజేశారు. ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు పీఆర్‌టీయూ బృందంతో కలిసి వీటిని అందించారు. స్థానిక పుణ్యపు వీధిలో నివాసముంటున్న బాధిత కుటుంబాన్ని వీరు పరామర్శించారు. ఈ సందర్భంగా సెప్టెంబర్ 1న విజయవాడలో సీపీఎస్ అంతానికి మిలియన్ మార్చ్ నిర్వహిస్తున్నామని, ఇందులో ఉద్యోగులు, ఉపాధ్యాయులు పాల్గొని జయప్రదం చేయాలని ఎమ్మెల్సీ, పీఆర్‌టీయూ సంఘం పిలుపునిచ్చింది. బాధిత కుటుంబాన్ని కలిసిన వారిలో ఎమ్మెల్సీతోపాటు పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు వి. హరిశ్చంద్రుడు, ప్రధానకార్యదర్శి బి. రవికుమార్, జిల్లాశాఖ అధ్యక్షుడు పప్పల రాజశేఖర్, రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు భైరి అప్పారావులు ఉన్నారు.


బాధిత కుటుంబానికి ఉత్తర్వుల ప్రతి అందజేస్తున్న ఎమ్మెల్సీ

ఏటీఎం మోసంపై ఫిర్యాదు

పాత శ్రీకాకుళం: మండలంలోని నైరా గ్రామానికి చెందిన అదపాక రమణ ఈ నెల 28న రాత్రి విశాఖ ఎ–కాలనీలోని ఎస్‌బీఐ ఏటీఎం సెంటర్‌కు వెళ్లాడు. నగదు తీసే ప్రయత్నంలో ఉండగా బయట ఉన్న కొందరు దుండగలు ఈయన కదలికలు గమనించారు. రమణ తన ఏటీఎం కార్డును మూడుసార్లు పెట్టినా డబ్బులు రాకపోవడంతో సాయం చేస్తున్నట్లు నమ్మించి లోపలికి వెళ్లారు. అన్నిసార్లు ఏటీఎం కార్డు స్వైప్ చేస్తే కార్డు పోతుందంటూ మభ్యపెట్టి అదే రూపంలోని వేరే ఏటీఎం కార్డును అందించి అక్కడి నుంచి పరారయ్యారు. అదే రోజు రాత్రి 11.30 గంటలకు రూ.41 వేలు తన ఖాతా నుంచి విత్‌డ్రా అయినట్లు బాధితుడు రెండు రోజుల తర్వాత గుర్తించాడు. బుధవారం ఎస్‌బీఐకు వెళ్లగా ఖాతాలో డబ్బులు లేకపోవడంతో భోరున విలపించాడు. అనంతరం రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. హెచ్‌సీ బి.ఎర్రంనాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



సెల్ఫీ గణేశా...

మట్టి వినాయకుడిని పూజిద్దాం... పర్యావరణాన్ని పరిరక్షిద్దాం. మట్టి గణపతికి జేజేలు పలుకుదాం. మరి మీరూ మట్టిగణపతినే పూజిస్తున్నారా.. మీ వీధిలోగానీ... మీ ఇంట్లోగానీ మట్టి విగ్రహంతో సెల్ఫీతీసి 77 2994 2992 నంబర్‌కు వాట్సాప్‌లో పంపండి. మంచిగా ఉన్నవాటిని సాక్షి ప్రచురిస్తుంది. మీ చిరునామా... ఫోన్ నంబర్ మరచిపోకండేం...

మట్టి మేలు తలపెట్టవోయ్



జి.శ్రీకాంత్, ఏపీహెచ్‌బీ కాలనీ



కేవీఎస్ వర్షిత్, పీఎన్‌కాలనీ



ఎన్.అఖిల్, రాగోలు



పి.ప్రశాంత్, ఏపీహెచ్‌బీ కాలనీ

ఉపాధ్యాయులకు సన్మానం



మాట్లాడుతున్న ప్రధానోపాధ్యాయురాలు నీరజ

శ్రీకాకుళం: రాగోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో బుధవారం ఇటీవల పాఠశాల నుంచి బదిలీ పొందిన 8 మంది ఉపాధ్యాయులు ఎల్. సూర్యప్రకాష్, ఎం.రాధారాణి, ఎన్. ఈశ్వరరావు, బి.రమణమూర్తి, జి.ఉషారాణి, బి.గోవిందరావు, ఎం.కృష్ణమోహనరావు, కె. ఆదెయ్యలకు వీడ్కోలు, సన్మాన సభ నిర్వహించారు. గ్రామ పెద్దలు వారి సేవలను కొనియాడారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నీరజ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ వై.గురుమూర్తి, జెడ్పీటీసీ సీహెచ్ జనార్దనరావు, ఎంపీటీసీ జి. చెంగలరావు, ఎస్. రమణయ్య, సీహెచ్ మోహనరావు, జి.శ్యామలరావు, ఎస్ఎంసీ చైర్మన్ జి.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ముంపు ప్రాంతాల పరిశీలన



వరి పొలాలను పరిశీలిస్తున్న అధికారులు

గార: శ్రీకూర్మం కాలువకు లంకపేట సమీపంలో గండి పడటంతో వందలాది ఎకరాలు నీట మునగడంతో వ్యవసాయాధికారులు బుధవారం ముంపు ప్రాంతాలను పరిశీలించారు. వ్యవసాయాధికారి పైలా నవీన్, సిబ్బంది, రైతులతో కలసి గండి పడిన ప్రాంతాలను పరిశీలించారు. ఇంకా నీటి ప్రవాహం ఉండటంతో సుమారు 400 ఎకరాలు ఇంకా నీటిలోనే ఉన్నాయి. ఇప్పటివరకు కాలువ గండి పూడ్చలేదు.

నీటి ప్రవాహం తగ్గితే పని చేయడానికి వీలవుతుందని ఇంజినీరింగ్ సిబ్బంది అంటున్నారు. మరో రెండు రోజులు నీరు పొలంలో ఉంటే వరి పంట దెబ్బతింటుందని ఏఓ అన్నారు. ఈ పరిశీలనలో సర్పంచ్ శిమ్మ ధర్మరాజు, మాజీ సర్పంచ్ చల్ల శ్రీనివాసరావు, వైస్ సర్పంచ్ కిరణ్, ఏఈవో జె. ఎరుకునాయుడు తదితరులు ఉన్నారు.

రోగులకు ఉచిత వైద్యశిబిరం

శ్రీకాకుళం సిటీ: డాక్టర్ కేప్స్ మెమోరియల్ సొసైటీ ఆధ్వర్యంలో కుష్ఠు వ్యాధిగ్రస్తులకు స్థానికంగా ఉచిత నేత్ర వైద్యశిబిరం నిర్వహించారు. రోగులను పరీక్షించి ఉచితంగా మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కో–ఆర్డినేటర్ డి.మాధవరావు, సెక్రటరీ డి.శ్రీకాంత్, డి.మంజుల తదితరులు పాల్గొన్నారు.

'రిజర్వ్ స్థలాలను పరిరక్షించాలి'

శ్రీకాకుళం న్యూకాలనీ: శ్రీకాకుళం నగరం పరిధిలోని రిజర్వ్ స్థలాలను పరిరక్షించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం బీజేపీ రాష్ట్ర కార్యదర్శి పైడి వేణుగోపాలం, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు పూడి తిరుపతిరావు నేతృత్వంలో నగర కమిషనర్ పీ.ఎ.శోభను కలిసి, వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు శోభతో మాట్లాడుతూ శ్రీకాకుళం మున్సిపాలిటీ నుంచి కార్పొరేషన్‌కు మారిన తర్వాత ఆక్రమణదారుల కళ్లు రిజర్వ్ స్థలా లపై పడ్డాయని ఫిర్యాదు చేశారు. కార్పొరేషన్ ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత అ ధికారులపై ఉందని గుర్తుచేశారు. నగరంలో డివిజన్ల పరిధిలో ఉన్న రిజర్వ్ స్థలాలను గుర్తించి, ఆక్రమణలు తొలగించాలని డిమాండ్ చేశారు. రిజర్వ్ స్థలాలను అమృత్ నిధులతో పార్కులుగా తీర్చిదిద్దాలని విన్నవించారు. పీఎన్ కాలనీలతోపాటు పలు కాలనీల్లో బడ్డీలు, షాపులు రోడ్లపై అక్రమంగా ఉన్నా కార్పొరేషన్ పరిధిలో అధికారులు చర్యలు తీసుకోకపోవడంపై ఆంతర్యమేం టని వారు ప్రశ్నించారు. బీజేపీ నాయకులు వినతిపై సానుకూలంగా స్పందించిన కమి షనర్ శోభ అవసరమైన చర్యలు చేపడతా మని హామీ ఇచ్చారు. ఆక్రమణలపై ఉపేక్షించేది లేదని, అలాంటివారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కమిషనర్‌ను కలిసిన వారిలో ఆ పార్టీ నాయకులు చల్లా వెంకటేశ్వరరావు, దుప్పల రవీం ద్ర, అట్టాడ రవిబాబ్జి, సంపతిరావు రమణమూర్తి, భాగ్యలక్ష్మి తదితరులు ఉన్నారు.

అలరించిన క్రైస్తవ భక్తిగీతాలు

శ్రీకాకుళం సిటీ: స్థానిక బాపూజీ కళామందిరంలో పాస్టర్ చల్లా కరుణాకర్ అధ్యక్షతన సాయంత్రం నిర్వహించిన క్రైస్తవ భక్తి గీతాలు ఆద్యంతం అలరించాయి. డాక్టర్ ఏఆర్ స్టీవెన్సన్ స్రిల్‌టీం హైదరాబాద్‌వారు ఈ గీతాలు ఆలపించారు. కార్యక్రమంలో చల్లా ఎస్తేర్‌వాణి, ఎల్ దేవానంద్, వై.సంగీతరావు, సౌభాగ్యవతి, బోయేజు, జెమ్స్, కోర్నేలి పాల్గొన్నారు.

'పరమభక్తుడు విప్రనారాయణుడు'

శ్రీకాకుళం సిటీ:

విప్రనారాయణుడు పరమభక్తుడని వక్త డాక్టర్ బారువ కోమలరావు అన్నారు. ఉపనిషన్మందిరంలో బుధవారం సాయంత్రం ఉపనిషన్మందిరంలో వైజయంతి విలాసంపై ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు. వైష్ణవ కావ్యం అయిన వైజయంతి విలాసంను సారంగ తిమ్మయ్య క్రీ.శ 1600లో రాశారని తెలిపారు. గురువారం డాక్టర్ పులఖండం శ్రీనివాసరావుచే రసార్ధవం రామాభ్యాదయంపై ఆధ్యాత్మిక ప్రసంగం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ



పరామర్శిస్తున్న ధర్మాన ప్రసాదరావు

పూసర్లపాడు (గార): మండలంలోని పూసర్లపాడు గ్రామానికి చెందిన ఊటపల్లి మోహనరావు ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు బుధవారం పరామర్శించారు. మృతికి గల కారణాలను తెలుసుకున్నారు. ఆయన వెంట డీసీఎంఎస్ చైర్మన్ గొండు కృష్ణమూర్తి, పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ముంజేటి కృష్ణమూర్తి, అరవల రామకృష్ణ, మళ్ల చిట్టిబాబు, గొల్లంగి వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

ప్రజా సేవలో యువకులు

గార: బాధ్యతగా ఉన్నప్పుడు ప్రతి పౌరుడు పోలీసేనని గార ఎస్సై బలివాడ గణేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రం సమీపంలోని ప్రైవేటు కల్యాణ మండపంలో కమ్యూనిటీ పోలీస్ వ్యవస్థపై యువకులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛందంగా పోలీసులకు తోడుగా ప్రజలకు రక్షణ కల్పించవచ్చని పేర్కొన్నారు. కోరిన సమయంలో డ్యూటీ చేయవచ్చన్నారు. ప్రతి గ్రామానికి దత్తత పోలీసు ఉంటారని, వారికి సహకారిగా ఉండాలన్నారు. సమావేశంలో కె. కృష్ణారావు, బి.సింహాచలం, ప్రసాద్, ఆరంగి మాధవరావుతో పాటు 70 మంది యువత పాల్గొన్నారు.

టీజీఐ వాహనాల అడ్డగింపు



లారీలను అడ్డుకున్న గ్రామస్తులు

జొన్నలపాడు(గార): అధిక బరువు గల ఇసుక వాహనాలు రోడ్డుపై ప్రయాణించడంతో బలమైన తారురోడ్డు పూర్తిగా గోతులమైంది. దీనిపై పలుమార్లు సంబంధిత యాజమాన్యం దృష్టికి తీసుకవెళ్లినా పట్టించుకోకపోవడంతో గ్రామస్తులే వాహనాలను అడ్డుకున్నారు. వాడాడ పంచాయతీ అచ్చెన్నపాలేం వద్దనున్న టీజీఐ ఇసుక పరిశ్రమ నుంచి ఇసుకను సతివాడ పరిశ్రమకు జొన్నలపాడు రోడ్డు మీదుగా తరలిస్తుంటారు. అయితే 10 టన్నులకు మించిన తడి ఇసుకతో వాహనాలు తిరుగుతుండటంతో రోడ్డుపై గోతులు ఏర్పడ్డాయి. దీని వల్ల స్థానికులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని సంబంధిత యాజమాన్యానికి చెప్పినా పట్టించుకోలేదు. దీంతో బుధవారం ఉదయం ఆ కంపెనీ ఇసుక వాహనాలను గ్రామస్తులు అడ్డుకున్నారు. విషయం తెలుసుకున్న పరిశ్రమ ప్రతినిధి తెలుగు సూర్యనారాయణ సంఘటనా స్థలానికి వచ్చి గ్రామస్తులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. ఆ తర్వాత పంచాయతీ సర్పంచ్, ఎంపీటీసీ ప్రతినిధులు అంబటి చినబాబు, చక్రధర్‌లతో చర్చలు జరిపారు. వెంటనే గోతులు పూడ్చుతామని, వారం రోజుల్లో రోడ్డు బాగుచేసేందుకు ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. దీంతో పెద్దల సూచనల మేరకు వాహనాలను విడిచిపెట్టారు.

పేద మహిళలకు ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందిస్తున్న దృశ్యం

పోర్టు కళింగపట్నం(గార): పోర్టు కళింగపట్నం పంచాయతీలోని నిరుపేద మత్స్యకార మహిళలకు బుధవారం ఆర్థిక సాయం అందించారు. అదే గ్రామానికి చెందిన గుంటు మోహన్ ఏటా 25 మంది మహిళలకు ఒక్కొక్కరికి రూ. 1000 చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నారు. బుధవారం వారి ఇంటికి వెళ్లి ఆర్థిక సాయాన్ని అందించారు. వీరిలో పింఛన్ అందనివారు, ఇంట్లోనుంచి బయటకు కూడా రాలేని మహిళలు, భర్త కోల్పోయిన మహిళలు ఉన్నారు. మోహన్ చేస్తున్న సాయంపై పంచాయతీ దత్తతదారుడు కెప్టెన్ మైలపల్లి జనార్ధన్‌తో పాటు గ్రామస్తులు అభినందించారు.

'మార్తాండ సూర్యాలయం' నిర్మాత ఎవరు?



ఎం. వెంకటరమణరావు
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల.

జనరల్ స్టడీస్
ఇండియన్ హిస్టరీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. 'కవిరాజ మార్గం'ను అమోఘవర్షుడు ఏ భాషలో రాశాడు?
1) బెంగాలీ 2) సంస్కృతం
3) కన్నడం 4) మరాఠి

2. 'దిల్వారా జైనాలయం' ఎక్కడ ఉంది?
1) రాజస్థాన్ 2) గుజరాత్
3) బెంగాల్ 4) కర్ణాటక

3. కాలచూరుల (హైహయులు) రాజధాని?
1) కనోజ్ 2) త్రిపురి
3) మౌంట్ అబూ 4) ఢిల్లీ

4. గహద్వాల చంద్రదేవుడు విధించిన ప్రత్యేక పన్ను ఏది?
1) పురిటి సుంకం 2) గణాచారి సుంకం
3) పొయ్యి సుంకం
4) తురుష్క దండన సుంకం

5. కింది వాటిలో చాంద్‌బర్దాయ్ హిందీలో రాసిన గ్రంథం?
1) పృథ్వీరాజ్ రాశో 2) రాజస్థాన్ కథావళి
3) నైషధ చరిత్ర 4) శిశుపాల వధ

6. మధ్యప్రదేశ్‌లోని ఖజురహో దేవాలయాన్ని ఎవరు నిర్మించారు?
1) సోలంకీలు 2) చౌహాన్‌లు
3) చందేలులు 4) గహద్వాలులు

7. కింది వాటిలో సరైన జత ఏది?
1) విక్రమశిల విశ్వవిద్యాలయం – ధర్మపాలుడు
2) సోమనాథ దేవాలయం – ప్రభాస్ పఠాన్
3) మిహిర భోజుడు – ప్రతీహార వంశం
4) పైవన్నీ సరైనవే

8. మిహిరభోజుని ఆస్థానాన్ని సందర్శించిన అరబ్బు యాత్రికుడు ఎవరు?
1) సులేమాన్ 2) అబ్దుల్ రజాక్
3) ఫిరదౌసి 4) లేన్‌పూల్

9. జతపరచండి.

రాజవంశం	రాజధాని
i) చౌహాన్‌లు	a) అన్హిల్‌వాడ్
ii) పరమారులు	b) ఖజురహో
iii) సోలంకీలు	c) గౌర్
iv) చందేలులు	d) ధారానగరం
v) సేన	e) అజ్మీర్

1) i-a, ii-b, iii-c, iv-d, v-e
2) i-e, ii-d, iii-a, iv-b, v-c
3) i-a, ii-d, iii-c, iv-b, v-e
4) i-e, ii-d, iii-a, iv-b, v-c

10. పృథ్వీరాజ్ చౌహాన్ వివాహమాడిన గహద్వాల జయచంద్రుడి కుమార్తె ఎవరు?
1) శీలమహాదేవి 2) సంయుక్త
3) మాచల్దేవి 4) పద్మిని

11. మొదటి తరైన్ యుద్ధం ఏ సంవత్సరంలో జరిగింది?
1) క్రీ.శ. 1191 2) క్రీ.శ. 1192
3) క్రీ.శ. 1193 4) క్రీ.శ. 1194

12. కింది వాటిలో సరికాని జత ఏది?
1) కల్నల్ టాడ్ – రాజస్థాన్ కథావళి
2) షానామా – ఫిరదౌసి
3) జగన్నాథాలయం – భువనేశ్వర్
4) హిందూ జాతీయ వీరుడు – పృథ్వీరాజ్ చౌహాన్

13. చందేవార్ యుద్ధ విజేత ఎవరు?
1) గజనీ మహమ్మద్
2) మహమ్మద్ ఘోరి
3) పృథ్వీరాజ్ చౌహాన్ 4) జయచంద్రుడు

14. 'ముంజేశ్వర' చెరువు ఎక్కడ నిర్మించారు?
1) ధారానగరం 2) ఢిల్లీ
3) అజ్మీర్ 4) జోధ్‌పూర్

15. తమ శీల సంరక్షణకు రాజపుత్ర స్త్రీలు ఆత్మహత్య చేసుకోవడాన్ని ఏమంటారు?
1) జనానా 2) జిజియా
3) జౌహార్ 4) సల్లేఖన

16. 'సమరాంగణ సూత్రధార' గ్రంథాన్ని పరమార భోజుడు ఏ అంశాలపై రాశాడు?
1) వాస్తు అంశాలు 2) రాజనీతి అంశాలు
3) యోగా అంశాలు
4) అలంకారశాస్త్ర అంశాలు

17. 'పంచరత్నాలు' అనే కవులను పోషించిన వారెవరు?
1) మొదటి భీమరాజు 2) లక్ష్మణసేనుడు
3) విజయసేనుడు 4) జయసింహుడు

18. కింది వాటిలో గాంగయ నరసింహదేవుడు నిర్మించిన నిర్మాణం ఏది?
1) సూర్యాలయం (మొంఢేరా)
2) సూర్యాలయం (అల్మోరా)
3) సూర్యాలయం (కోణార్క్)
4) కైలాసనాథాలయం (ఎల్లోరా)

19. టిబెట్‌లో అతిశదీపాంకరుడు ప్రచారం చేసిన బౌద్ధమత శాఖ ఏది?
1) మహాయానం 2) హీనయానం
3) తాంత్రికయానం 4) వజ్రయానం

20. 'జ్ఞానమే మోక్షానికి మార్గం' అని ప్రబోధించిందెవరు?
1) ఆదిశంకరాచార్యులు
2) రామానుజాచార్యులు
3) మధ్వాచార్యులు 4) వల్లభాచార్యులు

21. 'ప్రతీహారులు' అంటే..?
1) శిల్పులు 2) వ్యాపారులు
3) నావికులు 4) ద్వార పాలకులు

22. త్రైపాక్షిక పోరాటం రాష్ట్రకూట, పాల, ప్రతిహార రాజ్యాల మధ్య ఏ భూభాగం కోసం జరిగింది?
1) రాయచూర్ 2) కనోజ్
3) ఢిల్లీ 4) నవద్వీపం

23. కింది వాటిలో సరికాని జత ఏది?
1) కందరీయ మహాదేవాలయం – ఖజురహో
2) గిరిజాదేవి శక్తి పీఠం – కటక్
3) ఉడిపి – కర్ణాటక
4) విఠలాలయం – హంపీ

24. 'రాజతరంగిణి' గ్రంథం ఎవరికి సంబంధించింది?
1) కశ్మీర్ రాజులు 2) సేన రాజులు
3) సోలంకీలు 4) పరమారులు

25. 'భారత చరిత్ర పితామహుడు' ఎవరు?
1) చాంద్‌బర్దాయ్ 2) జె.ఎన్. సర్కార్
3) కల్హణుడు
4) మామిడిపూడి వెంకటరంగయ్య

26. పృథ్వీరాజ్ చౌహాన్ (మూడో పృథ్వీరాజ్) రాణి సంయుక్తను ఏ విధమైన వివాహం చేసుకున్నాడు?
1) స్వయంవర వివాహం
2) రాక్షస వివాహం 3) బ్రహ్మ వివాహం
4) ప్రజాపత్య వివాహం



27. మహమ్మద్ బిన్ ఖాసీం సైన్యాలను ఎదుర్కొన్న దాహిర్ రాజు భార్య పేరు?
1) రాణీబాయి 2) పరిమళదేవి
3) సూరజ్‌దేవి 4) రాణి పద్మిని

28. అరబ్బులు హిందువులు, బౌద్ధులు ఇతర పాలితులను ఏమని వ్యవహరించారు?
1) జిమ్మీలు 2) తైవైఫ్‌లు
3) కాఫిర్‌లు 4) మ్లేచ్ఛులు

29. గజనీ మహమ్మద్ ధ్వంసం చేసిన శ్రీ చక్రస్వామి ఆలయం ఎక్కడ ఉంది?
1) కనోజ్ 2) మధుర
3) ముల్తాన్ 4) స్థానేశ్వరం

30. సోమనాథ్ దేవాలయాన్ని గజనీ మహమ్మద్ ఎప్పుడు ధ్వంసం చేసాడు?
1) క్రీ.శ. 1020 2) క్రీ.శ. 1022
3) క్రీ.శ. 1023 4) క్రీ.శ. 1025

31. కింది వాటిలో సరైంది ఏది?
1) కితాబ్–ఉల్–యామిని గ్రంథం – ఉత్బి
2) కితాబ్–ఉల్–హింద్ గ్రంథం – అల్‌బెరూనీ
3) బష్మనామా గ్రంథం – అజారీ
4) పైవన్నీ సరైనవే

32. గజనీ మహమ్మద్ దండయాత్రను తొలిసారి ఎదుర్కొన్న హిందూషాహీ రాజు ఎవరు?
1) జయపాలుడు 2) ఆనందపాలుడు
3) త్రిలోచనపాలుడు 4) భీమపాలుడు

33. ఖజురహోలోని దేవాలయాలను ఏ శైలిలో నిర్మించారు?
1) ఇండో–గ్రీక్ 2) ఇండో–ఆర్యన్
3) ద్రావిడ 4) గోథిక్

34. జతపరచండి.

i) జయానకుడు	a) కుమారపాల చరిత్ర
ii) రాజశేఖరుడు	b) మాలతీ మాధవం
iii) హేమచంద్రుడు	c) ప్రబోధ చంద్రోదయం
iv) భవభూతి	d) పృథ్వీరాజ విజయం
v) ఆనందవర్ధనుడు	e) కర్పూర మంజరి

1) i-e, ii-a, iii-d, iv-c, v-b
2) i-c, ii-e, iii-b, iv-a, v-d
3) i-d, ii-e, iii-a, iv-b ,v-c
4) i-b, ii-c, iii-a, iv-e, v-d

35. కశ్మీర్‌లోని 'మార్తాండ సూర్యాలయం' నిర్మాత ఎవరు?
1) హరిసింగ్
2) లలితాదిత్య ముక్తాపీడుడు
3) బాలాదిత్య 4) జయపాలుడు

36. 'శిలా నిర్మిత సుందరనగరం' అని దేన్ని పిలిచేవారు?
1) ఉదయ్‌పూర్ 2) భగత్‌పూర్
3) జైపూర్ 4) జోధ్‌పూర్

37. 'ఖండన ఖండఖాద్యం' గ్రంథకర్త ఎవరు?
1) శ్రీహర్షుడు 2) దండి
3) పద్మగుప్తుడు 4) కల్హణుడు

38. ప్రతీహారులు తాము ఎవరి సంతతికి చెందిన వాళ్లమని చెప్పుకొన్నారు?
1) ఇంద్రుడు 2) లక్ష్మణుడు
3) వరుణుడు 4) బ్రహ్మ

39. విద్యాధరుడు అనే రాజు ఏ వంశానికి చెందినవాడు?
1) ఛందేల 2) సోలంకీ
3) పాల 4) పరమార

40. 'అరబ్బుల సింధూపై దండయాత్ర ఫలితం లేని విజయం' అని అన్నదెవరు?
1) జె.ఎన్. సర్కార్
2) రాధాకుముద్ ముఖర్జీ
3) లేన్‌పూల్ 4) వి.ఎ. స్మిత్

41. హర్షుడి పాలనాకాలం ఏది?
1) క్రీ.శ. 606 - 647
2) క్రీ.శ. 606 - 656
3) క్రీ.శ. 606 - 666
4) క్రీ.శ. 600 - 647

42. 'సూర్య శతకం' రాసిందెవరు?
1) బాణుడు 2) మతంగ దివాకరుడు
3) భర్తృహరి 4) మయూరుడు

43. కింది వాటిలో సరికాని జత?
1) యాత్రికుల్లో యువరాజు – హుయాన్‌త్సాంగ్
2) మహామోక్ష పరిషత్ – స్థానేశ్వరం
3) నలంద విశ్వవిద్యాలయం – రాజ్‌గిర్
4) కాదంబరి గ్రంథం – బాణుడు

44. హర్షుడి తొలి రాజధాని ఏది?
1) కనోజ్ 2) ఉజ్జయిని
3) శ్రీనగర్ 4) స్థానేశ్వరం

45. కింది వాటిలో హుయాన్‌త్సాంగ్ రచన ఏది?
1) నేచురల్ హిస్టరీ 2) ది ట్రావెల్స్
3) సి–యూ–కి 4) ఫో–కో–కి

46. 'సకలోత్తరాపథేశ్వరుడు' అనేది ఎవరి బిరుదు?
1) భాస్కర వర్మ 2) రెండో పులకేశి
3) రెండో ధ్రువసేనుడు 4) హర్షుడు

47. హర్షుడి వంశం ఏది?
1) పుష్యభూతి 2) పశ్చిమ చాళుక్య
3) ప్రతీహార 4) గహద్వాల

48. కింది వాటిలో హర్షుడి రచన కానిది ఏది?
1) నాగానందం 2) చండీ శతకం
3) రత్నావళి 4) ప్రియదర్శిక

49. రెండో పులకేశి, హర్షుడి రాజ్యాల సరిహద్దుగా ఉన్న నది ఏది?
1) యమున 2) గోమతి
3) నర్మద 4) కావేరి

50. 'రాజశ్రీ' ఎవరు?
1) హర్షుడి తల్లి 2) హర్షుడి కుమార్తె
3) హర్షుడి సోదరి 4) హర్షుడి పినతల్లి

51. కింది వాటిలో సరైన జత ఏది?
1) మహామోక్ష పరిషత్ – ఐదేళ్లకోసారి
2) ప్రభాకర వర్ధనుడు – హూణ హరిణ కేసరి
3) గృహవర్మ – మౌఖరి వంశం
4) పైవన్నీ సరైనవే

52. జతపరచండి.

పదజాలం	అర్థం
i) రాజస్థానీయ	a) కోశాధికారి
ii) మహాబలాధీకృత	b) అమ్మకం పన్ను
iii) భాండాగారాధీకృత	c) పన్ను వసూలు చేసే అధికారి
iv) తుల్యమేయ	d) సేనాపతి
v) ధ్రువాధికరణ	e) విదేశీ వ్యవహారాలు

1) i-e, ii-d, iii-c, iv-b, v-a
2) i-e, ii-b, iii-c, iv-d, v-a
3) i-c, ii-d, iii-a, iv-b, v-e
4) i-e, ii-d, iii-a, iv-b, v-c

53. సి–యూకి గ్రంథం ప్రకారం, క్రీ.శ. 7వ శతాబ్దంలో భారతీయులు ఏం తినలేదని పేర్కొన్నారు?
1) ఉల్లి, వెల్లుల్లి
2) మిరపకాయ, కందిపప్పు
3) అల్లం, మెంతులు
4) పెసరపప్పు, మినప పప్పు

54. కనోజ్‌లో జరిగిన సర్వమత మహాసభ అధ్యక్షుడెవరు?
1) భాస్కర వర్మ 2) హుయాన్‌త్సాంగ్
3) తాయిసుంగ్ 4) గౌడశశాంకుడు

55. 'దానధర్మ క్షేత్రం' అని ఏ ప్రాంతాన్ని పిలుస్తారు?
1) కనోజ్ 2) అజ్మీర్
3) ప్రయాగ 4) శ్రీనగర్

56. హర్షుడి తండ్రి ఎవరు?
1) ఆదిత్య వర్ధనుడు 2) రాజ్య వర్ధనుడు
3) ప్రభాకర వర్ధనుడు
4) భాస్కర వర్మ

57. కింది వాటిలో సరైన జత ఏది?
1) యశోమతీదేవి – హర్షుడి తల్లి
2) కామరూప – అస్సాం
3) సోమోద్భవ – నర్మదా నది
4) పైవన్నీ సరైనవే

సమాధానాలు

1) 3	2) 1	3) 2	4) 4	5) 1
6) 3	7) 4	8) 1	9) 2	10) 2
11) 1	12) 3	13) 2	14) 1	15) 3
16) 1	17) 2	18) 3	19) 4	20) 2
21) 4	22) 2	23) 2	24) 1	25) 3
26) 2	27) 1	28) 1	29) 4	30) 4
31) 4	32) 1	33) 2	34) 3	35) 2
36) 4	37) 1	38) 2	39) 1	40) 3
41) 1	42) 4	43) 2	44) 4	45) 3
46) 4	47) 1	48) 2	49) 3	50) 3
51) 4	52) 4	53) 1	54) 2	55) 3
56) 3	57) 4			



పి. నీలకంఠయ్య
జెడ్‌పీహెచ్‌ఎస్, కమ్మకండ్రిగ, చిత్తూరు జిల్లా.

టెన్త్ బయాలజీ సీసీఈ విధానంలో..



పిల్లల సంపూర్ణ వికాసానికి విద్య తోడ్పడాలనే లక్ష్యంతో రాష్ట్రంలో నిరంతర సమగ్ర మూల్యాంకనం (సీసీఈ)ని అమలు చేస్తున్నారు. విద్య ద్వారా పిల్లల్లో మానసిక పరిపక్వతతోపాటు స్నేహం, సహకారం, సహనశీలత, ఓర్పు వంటి వైఖరులు అలవడాలి. వారిలో తార్కిక వివేచన, సృజనాత్మక ఆలోచనలు పెంపొందాలి. సమస్యలకు కుంగిపోకుండా ఎదురునిలిచి వాటిని పరిష్కరించే నేర్పు రావాలి. వీటన్నింటి కోసం సీసీఈని ప్రవేశపెట్టారు. ఈ విధానంలో కేవలం పిల్లలకు పరీక్షలు పెట్టడం మాత్రమే కాకుండా వారి జ్ఞానాత్మక, మానసిక చలనాత్మక, భావావేశ నైపుణ్యాలను పెంపొందించడం ఉంటుంది. ఈ మూల్యాంకనం రెండు రకాలు. అవి..

1) నిర్మాణాత్మక మూల్యాంకనం - ఫార్మేటివ్ అసెస్‌మెంట్
2) సంగ్రహణాత్మక మూల్యాంకనం - సమ్మేటివ్ అసెస్‌మెంట్

నిర్మాణాత్మక మూల్యాంకనం: ఇది అంతర్గత మూల్యాంకనం. విద్యార్థి సామర్థ్యాలను, సాధన స్థితిగతులను అంచనా వేసేందుకు, అభ్యసనాన్ని మెరుగుపర్చడానికి ఈ మూల్యాంకనం సహాయపడుతుంది. తరగతి గదిలో జరిగే చర్చలు, పిల్లల ప్రతిస్పందనలు, పిల్లలు రాసిన నోటు పుస్తకాలు, తరగతి పని, ఇంటిపని, ప్రాజెక్ట్ పనులు, ప్రయోగశాల కృత్యాలు వంటి అంశాల ఆధారంగా ఈ అధ్యయనాన్ని నిర్వహిస్తారు.

ఇందులో నాలుగు రకాల సాధనాలను ఉపయోగిస్తారు.

జీవ, భౌతిక, రసాయన శాస్త్రాలు

1) రాత అంశాలు - 10 మార్కులు
2) ప్రాజెక్ట్ పనులు-10 మార్కులు
3) ప్రయోగశాల పనులు - 10 మార్కులు
4) లఘు పరీక్ష-20 మార్కులు. పై సాధనాల ద్వారా సాధించిన గ్రేడ్‌లను నమోదు చేయాలి.

జీవశాస్త్రంలో ఫార్మేటివ్ అసెస్‌మెంట్ నిర్వహణ:

విద్యార్థులు రెండు లాంగ్‌సైజ్ నోట్‌బుక్‌లు తీసుకోవాలి. ఒకదానిలో తరగతి గది రాత పని, మరొకదానిలో ప్రాజెక్ట్ పని, ప్రయోగశాల నివేదిక, లఘు పరీక్షను రాయాలి.

1. రాత పనులు - నోటు పుస్తకాలు: పిల్లలు తాము అవగాహన చేసుకున్న అంశాన్ని సొంత మాటలతో వ్యక్తీకరించడానికి, భావాన్ని లిఖిత రూపంలో తెలియజేయడానికి లేఖనా నైపుణ్యం అవసరమని మనకు తెలుసు. ఇందు కోసం నోటు పుస్తకాలు ఉపయోగపడతాయి. వీటిలో పిల్లలు ప్రశ్నలకు జవాబులను సొంత మాటల్లో రాయాలి. దీనివల్ల పిల్లల్లో భావనల పట్ల స్పష్టత వస్తుంది. రాత పనికి పది మార్కులుంటాయి. ఉపాధ్యాయుడు కింది అంశాల ఆధారంగా మార్కులు కేటాయించాలి.

1) సొంతంగా రాసినదై ఉండటం
2) బొమ్మలు గీసి ఉండటం
3) భాషాదోషాలు లేకుండా ఉండటం.

2. ప్రాజెక్ట్ పని: పాఠ్య పుస్తకంలో ప్రతి పాఠం మధ్యలో కొన్ని ప్రాజెక్టులు ఇచ్చారు. వీటితోపాటు స్థానిక వనరులు, అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఉపాధ్యాయుడు సొంతంగా కొన్ని ప్రాజెక్ట్‌లు తీసుకోవచ్చు.

ప్రతి ఫార్మేటివ్ కాలంలో ఒక ప్రాజెక్ట్‌ను తప్పనిసరిగా చేయాలి. పాఠంలో ఇచ్చిన కృత్యాలు ప్రాజెక్ట్‌లు కావు. ప్రాజెక్ట్‌లో ఒక సమస్య పరిష్కారం కోసం వేర్వేరు సాధనలు ఉపయోగించి సమాచారాన్ని సేకరించి విశ్లేషించాలి. చివరకు నిర్ధారణకు రావాలి. ప్రాజెక్ట్‌ని వ్యక్తిగత, జట్టు ప్రాజెక్ట్ పనిగా ఇవ్వాలి. ఇంటర్వ్యూ చేయడం, సమాచార సేకరణ, పరిశోధన గ్రంథాలు, రిఫరెన్స్ పుస్తకాలు చదవడం ద్వారా ప్రయోగాలు చేయడం, వస్తువును, నమూనాను తయారు చేయడం కూడా ప్రాజెక్ట్‌లో భాగమే. ప్రాజెక్ట్‌లో రెండు ప్రధానాంశాలుంటాయి. అవి...

1) ప్రాజెక్ట్‌కు సిద్ధం కావడం, నిర్వహించడం.
2) ప్రాజెక్ట్ నివేదిక రాయడం.

కింది అంశాలు ప్రాజెక్ట్ నివేదికలో ఉండాలి.

1) ప్రాజెక్ట్ పేరు/సమస్య/ప్రశ్న
2) లక్ష్యాలు
3) ఎంచుకునే సాధనాలు/అధ్యయనం చేయడం
4) అధ్యయన పద్ధతి
5) విషయ విశ్లేషణ - పట్టికలు
6) ముగింపు 7) ఉపయోగించిన వనరులు
8) కృతజ్ఞతలు

విద్యార్థులు ఉపయోగించిన సాధనాలు, ప్రాజెక్ట్ నిర్వహణ తీరును బట్టి మార్కులు కేటాయిస్తారు. జట్టుగా ప్రాజెక్ట్‌ను నిర్వహించినా వ్యక్తిగతంగా ప్రతి విద్యార్థి మొత్తం నివేదికను ఫార్మేటివ్ నోట్స్‌లో రాయాలి.

3. విద్యార్థి ప్రతిస్పందనలు, ప్రయోగశాల పనులు/రికార్డ్ నిర్వహణ

విజ్ఞాన శాస్త్రాన్ని నేర్చుకోవడంలో ప్రయోగాల నిర్వహణ ముఖ్యమైంది. విద్యార్థులు ప్రయోగశాలలో చేసిన ప్రయోగ విధానాన్ని, సాధించిన ప్రక్రియ నైపుణ్యాలను మదింపు చేయాలి. ఇందుకోసం పరికరాల అమరికలో వారు ప్రదర్శించే నైపుణ్యం, పరిశీలనల నమోదు, ఫలితాల విశ్లేషణ వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుంటారు. అదే విధంగా ప్రయోగాలు చేసిన తర్వాత నివేదిక రూపంలో దాన్ని ఫార్మాట్ మూల్యాంకనం నోట్స్‌లో రాయాలి.

ల్యాబ్ రికార్డ్‌లో ఉండాల్సిన అంశాలు..

ఉద్దేశం, కావాల్సిన పరికరాలు, ప్రయోగ విధానం, పరిశీలనలు/ నమోదు, ఫలితాల విశ్లేషణ, సాధారణీకరణ, తీసుకోవాల్సిన జాగ్రత్తలు ప్రయోగం చేసిన పద్ధతికి 4 మార్కులు, ప్రయోగశాల రికార్డుకు 6 మార్కులు మొత్తంగా పది మార్కులు కేటాయిస్తారు.

4. లఘు పరీక్ష (స్లిప్ టెస్ట్): పాఠాన్ని బోధించిన తర్వాత విషయావగాహన ఏ మేరకు జరిగిందో ఎప్పటికప్పుడు అంచనా వేసుకోవడం కోసం పరీక్షను నిర్వహించాలి. నిర్దేశించిన సమయంలో కాకుండా పరీక్ష అనే భావన కలగకుండా ఏ సమయంలోనైనా పరీక్షను నిర్వహిస్తారు. ఇది సాధారణ యూనిట్ పరీక్ష వంటిది కాదు. ఇది 20 మార్కులకు జరుగుతుంది. దీన్ని కూడా ఫార్మేటివ్ నోట్స్‌లోనే రాయాలి. విద్యా సంవత్సరంలో నాలుగుసార్లు ఈ పరీక్ష నిర్వహిస్తారు.

సంగ్రహణాత్మక మూల్యాంకనం: బోధనాభ్యసన ప్రక్రియల ద్వారా విద్యార్థి నేర్చుకున్న అంశాలను మొత్తంగా మూల్యాంకనం చేయడమే సంగ్రహణాత్మక మూల్యాంకనం. ఏడాదిలో మూడుసార్లు అంటే SA-I, SA-II, SA-III (పబ్లిక్) పరీక్షలు నిర్వహిస్తారు. నిర్దేశిత విద్యా ప్రమాణాల ఆధారంగా వెయిటేజ్‌ను నిర్ణయించి పరీక్షను నిర్వహిస్తారు.

పై ప్రమాణాల ఆధారంగా దీర్ఘ సమాధాన ప్రశ్నలు, లఘు రూప, స్వల్ప సమాధాన, బహుళైచ్ఛిక రూపంలో ప్రశ్నలు వస్తాయి. భాషేతర అంశాలైన గణితం, విజ్ఞానశాస్త్రం, సాంఘిక శాస్త్రంలో ప్రశ్నల స్వరూపం, సంఖ్య ఇదే విధంగా ఉంటుంది. కేవలం 4 మార్కుల ప్రశ్నలకు అంతర్గత చాయిస్ ఉంటుంది. మిగిలిన ప్రశ్నలన్నింటినీ విద్యార్థి తప్పకుండా రాయాలి. చాయిస్ ఉండదు.

సైన్స్‌లో విద్యా ప్రమాణాల వారీగా వెయిటేజ్


విద్యా ప్రమాణాలు	వెయిటేజీ	మార్కులు
విషయావగాహన	40%	16
ప్రశ్నించడం, పరికల్పనలు చేయడం	10%	4
ప్రయోగాలు, క్షేత్ర పరిశీలనలు	15%	6
సమాచార నైపుణ్యాలు	15%	6
బొమ్మలు గీయడం ద్వారా భావ ప్రసారం	10%	4
నిజ జీవిత వినియోగం, ప్రశంస	10%	4

ప్రశ్న రకం	ప్ర. సం.	మార్కులు	మొత్తం
స్వల్ప సమాధానం	4	4	4×4=16
లఘురూపం	5	2	5×2=10
దీర్ఘ సమాధాన ప్రశ్నలు	4	1	4×1=4
బహుళైచ్ఛికం	20	1/2	20×1/2=10

The validity of the GST registration?



K
Director,
DBS, Hyderabad



M

1 . man maThe BankiOmbudsman reject a complaint at any stage if it appears to him that a complaint made to him ____:
a) If the Compensation sought from the Banking Ombudsman is beyond Rs. 20 lakh
b) If it requires consideration of elaborate documentary and oral evidence
c) If the proceedings before the Banking Ombudsman are not appropriate for adjudication of such complaint
d) If the complaint is without any sufficient cause
e) All the above

2 . ing set upWho among the follow the Credit Guarantee Fund Trust for Micro and Small Enterprises (CGTMSE)?
a) GOI
b) Ministry of MSME
c) SIDBI d) a & c
e) Reserve Bank of India

3 . wing caWho among the follo issue Commercial Paper(CP)?
a) Corporates
b) Primary Dealers
c) All India Financial Institutions
d) a, b, & c e) a & b only

4 . d balanceAs per the latest audite sheet, If the tangible net worth of the company is not less than ______ crore, then the corporate would be eligible to issue CP.
a) 4 b) 3 c) 2
d) 5 e) None of these

5 . unt nCompensation amount not exceeding Rs. _____ lakh to the complainant for mental agony and harassment may be awarded by Banking Ombudsman.
a) 1 b) 2 c) 3
d) 5 e) None of these

6 . PriorityAs per the existing Sector guidelines Which of the following categories are there?
a) Export Credit b) Agriculture
c) Social Infrastructure
d) Renewable Energy
e) All of these

7 . 500 wiCurrency note of Rs. have ' five bleed lines on left and right in raised print'. Similarly how many bleed lines are there on the left and right in Rs. 2000 currency note?
a) 3 b) 4 c) 6 d) 7 e) 8

8 . forms aWhich of the following used for Acknowledgement of registration for GST?
a) Form GSTR -1
b) Form GSTR -2
c) Form GST REG-02
d) Form GST REG
e) None of these

9 . N CARDIf the fourth letter in PA is 'P' then it denotes _____:
a) Company b) Firm
c) Person d) Trust
e) HUF

10 registraThe validity of the GST tion certificate is:
a) One year b) Two years
c) Five years
d) Valid till it is canceled
e) None of these

11 nsUnion CIBIL is located in _________ :
a) Chennai b) Kolkatta
c) Mumbai d) Bengaluru
e) None of these

12 a Non-Net Owned Funds of Banking Finance Company should be Rs.______ to get the NBFC license from RBI.
a) 100 Lakh b) 150 Lakh
c) 200 Lakh d) 250 Lakh
e) None of these

13 ds for:In NRE account "R" stan
a) Residential b) Recoverable
c) Resident d) Residual
e) None of these

14 our-year . business plan embarked by the Government of India for providing rural infrastructure in the areas of:
a) Irrigation & water supply
b) Electrification c) Housing
d) Telecommunication & connectivity
e) All the above

15 . The Headquarters of Tra
a) National & International Exchange of India
b) National Internet Exchange of India
c) National Inter Exchange Interest
d) None of the above
e) National Industrial Exchange of India

K

1) e	2) d	3) d	4) a
5) a	6) e	7) d	8) c
9) c	10) d	11) c	12) c
13) c	14) e	15) b	16) c

గుర్తించండి

raft	
hike	
kiwi	
branch	
sweater	
teacher	
lolipop	
log	

b	p	b	i	h	t	h	b	b
r	g	r	k	w	n	i	w	r
e	l	a	z	m	f	k	j	a
h	o	n	a	v	o	e	o	f
c	g	c	p	b	n	u	p	t
a	v	h	j	g	q	z	t	u
e	c	n	z	t	i	w	i	k
t	r	e	t	a	e	w	s	t
i	l	o	l	i	p	o	p	j

పైన ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి

దారి కనుక్కోండి

తన స్నేహితులతో కలిసి వచ్చిన వంకాయ తప్పిపోయింది. తన స్నేహితుల వెళ్లడానికి దారి చూపిస్తారా?



నాన్నా చెప్పవా?

పెంగ్విన్లు సముద్రంలో ఎలా ఉండగలుగుతాయి?




మన భూగోళం మీద, మంచుతో నిండిన అంటార్కిటికా ప్రాంతంలో నివసించే పెంగ్విన్లు అద్భుతమైన డైవర్లనీ, గజఈతగాళ్ళనీ వర్ణించ వచ్చు. ఇవి సముద్రంలో 500 మీటర్ల లోతు దాకా వెళ్లడమే కాకుండా, పైకి రాకుండా సుమారు 15 నిమిషాల దాకా నీటిలోపల ఉండ గల్గుతాయి. ఇందుకు ఒక ముఖ్య కారణమే ఉంది లెండి.

పెంగ్విన్ల శరీర ఉష్ణోగ్రత సాధారణంగా 38 డిగ్రీల సెల్సియస్ వుంటుంది. అయితే ఇవి సముద్రం లోపలికి దిగాక వాటి ఉష్ణోగ్రత 11 డిగ్రీలకు పడిపోతుంది. దాంతో వాటి శరీరం లోపలి కణజాలాలన్నీ తమ తమ జీవన చర్యల వేగాన్ని తగ్గిస్తాయి. అంటే వాటికి అవసరమైన ఆమ్లజని వేగాన్ని తగ్గిస్తాయి. అంటే వాటికి ఆవసరమైన ఆక్సిజన్ కూడా గణనీయంగా తగ్గిపోతుందన్నమాట. ఈ కారణంగా అవి అంతకు ముందు పీల్చుకున్న గాలిలోని ఆక్సిజన్ సాయంతో సుమారు 15 నిమిషాల దాకా నీటి లోపల ఉండగల్గుతాయి.


ఒకవేళ సముద్రం లోపలికి వెళ్ళాక వాటి శరీర ఉష్ణోగ్రత పడిపోయి తద్వారా జీవన చర్యలు మందగించకుండా ఉన్నట్లయితే పెంగ్విన్లు అంతసేపు నీటిలో ఉండటం అసాధ్యమవు తుంది. ఎందుకంటే వాటి శరీరానికి.... పావుగంట సేపు బతికేందుకు కావలసిన ఆక్సిజన్‌ని తమలో నిలుపుకోగలిగే సామర్థ్యం వుండదు.

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 8 తేడాలను గుర్తించండి



నీడను గుర్తించండి

పక్కన ఇచ్చిన 5 నీడల్లో ఈ జంతువు అసలు నీడ ఏదో గుర్తించండి



కనుక్కోండి



నిజా!


డచ్ దేశస్థులు ఏడాదికి సగటున వెయ్యి కిలోమీటర్లు ప్రయాణిస్తారు




ప్రపంచ దేశాలతో పోల్చినపుడు చైనాలో ఉరిశిక్షలు 4 రెట్లు అధికం



కింద ఇచ్చిన బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



రంగులు వేయండి



కథానిలయం అధ్యక్షుడికి అవార్డు అందజేత


అవార్డు అందుకుంటున్న రామారావునాయుడు

శ్రీకాకుళం సిటీ: తెలుగుభాషకు చేసిన సేవకు గాను కథానిలయం అధ్యక్షుడు, శ్రీకాకుళం సాహితి అధ్యక్షుడు బీవీఏ రామారావునాయుడికి.. విజయవాడలో తుమ్మలపల్లి కళాక్షేత్రంలో అవార్డు అందుకున్నారు. ఈ అవార్డు రావడంపై రామారావునాయుడు హర్షం వ్యక్తంచేశారు. బుధవారం ఆయన సాక్షితో మాట్లాడుతూ శ్రీకాకుళం సాహితీ ద్వారా 30 పుస్తకాలను ప్రచురితమయ్యాయన్నారు. కథానిలయంలో 25 వేల కథా, అనుబంధ సాహిత్యం, 25 వేల పత్రికలు పొందుపరిచామన్నారు. ప్రస్తుతం కథానిలయంలో లక్ష కథానికలు ఉన్నాయని, వీటన్నింటినీ ఇంటర్నెట్‌కు అనుసంధానం చేస్తున్నామని తెలిపారు.

3న జిల్లా జూనియర్ కబడ్డీ జట్ల ఎంపిక

- శ్రీకాకుళం కోడిరామ్మూర్తి క్రీడా ప్రాంగణంలో..

శ్రీకాకుళం న్యూకాలనీ: ఏడాది కాలం నుంచి శిక్షణ పొందుతున్న జూనియర్ కబడ్డీ క్రీడాకారులకు శుభవార్త. సెప్టెంబర్ 3వ తేదీన జిల్లా జూనియర్ బాలబాలికల కబడ్డీ జట్ల ఎంపికలు జరగనున్నాయని శ్రీకాకుళం జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎ.చిరంజీవిరావు తెలిపారు. శ్రీకాకుళం కోడిరామ్మూర్తి క్రీడా ప్రాంగణం వేదికగా ఇవి జరుగుతాయన్నారు. ఈ ఎంపికలు ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతాయన్నారు. ఇక్కడ ఎంపికచేసిన జట్లను సెప్టెంబర్ 24 నుంచి 27వ తేదీ వరకు కర్నూలు జిల్లా పాణ్యంలో జరగనున్న 44వ ఏపీ రాష్ట్ర జూనియర్ బాలబాలికల కబడ్డీ చాంపియన్‌షిప్ పోటీలకు పంపిస్తామని వివరించారు. బాలురు 70 కేజీలు, బాలికలు 65 కేజీలలోపు బరువు ఉండి, 1997 డిసెంబర్ 28 తేదీలోపు జన్మించి ఉండాలని స్పష్టంచేశారు. మరిన్ని వివరాలకు ఫోన్: 96763 64646 నెంబర్‌ను సంప్రదించవచ్చు.

ఎస్‌జీఎఫ్ భవన నిర్మాణానికి చర్యలు

- ప్రభుత్వంతో పోరాటానికైనా సిద్ధం
- ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులనాయుడు
- ముగిసిన మూడు రోజుల జిల్లా స్థాయి పీడీ, పీఈటీల సెమినార్

శ్రీకాకుళం న్యూకాలనీ:


మాట్లాడుతున్న ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులనాయుడు

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యాలయ భవన నిర్మాణానికి అన్ని చర్యలు తీసుకుంటామని ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులనాయుడు హామీ ఇచ్చారు. ఈ విషయంపై కలెక్టర్‌తో చర్చిస్తామన్నారు. జిల్లా విద్యాశాఖ సౌజన్యంతో జిల్లా వ్యాయామోపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో స్థానిక కోడిరామ్మూర్తి స్టేడియం సమీపంలోని అంబేద్కర్ ఆడిటోరియంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న జిల్లాస్థాయి పీడీ, పీఈటీల సెమినార్ కమ్ వర్క్‌షాప్ బుధవారం ముగిసింది. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న గాదె మాట్లాడుతూ ఉపాధ్యాయులతోపాటు వ్యాయామోపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై పోరాటానికైనా సిద్ధమని అన్నారు. ఈ సందర్భంగా పీఆర్‌టీయూ రాష్ట్ర నాయకులు బైరి అప్పారావు, పప్పల రాజశేఖర్, కె.రవికుమార్, వి.హరిశ్చంద్రుడు ఉపాధ్యాయ సంఘ సమస్యలను ప్రస్తావించారు. కాగా ఎస్‌జీఎఫ్ భవన నిర్మాణానికి శ్రీకాకుళం ఎంపీ కె.రామ్మోహన్‌నాయుడు ఇప్పటికే ఎంపీ ల్యాడ్స్ నిధుల నుంచి రూ.10 లక్షల కేటాయిస్తానని హామీ ఇచ్చిన విషయం తెలిసిందే.

సమష్టిగా ముందుకు...

రాష్ట్రంలో అత్యంత పటిష్టగా ఉన్న సంఘాల్లో శ్రీకాకుళం జిల్లా పీఈటీ సంఘం ముందు వరసలో ఉంటుందని జిల్లా ఒలింపిక్ సంఘ ప్రధాన కార్యదర్శి పి.సుందరరావు అన్నారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్‌లోనూ సమష్టిగా నిర్ణయాలు తీసుకుని ముందడుగు వేయాలన్నారు. అనంతరం జిల్లాలోని ఐదు జోనల్ కార్యవర్గ సభ్యులతో సమావేశాలు నిర్వహించి, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. జిల్లా పీఈటీ సంఘ అధ్యక్షులు ఎం.వి.రమణ, ప్రధాన కార్యదర్శి ఎం.సాంబమూర్తి మూడు రోజుల సెమినార్ విశేషాలు, ఏర్పాట్లు, ఆర్థిక లావాదేవీలను వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పీఈటీ సంఘ నాయకులు వై.శేఖర్‌బాబు, పి.తవిటయ్య, వై.పోలినాయుడు, ఎం.రామకృష్ణ, ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎమ్మెస్సీ శేఖర్, క్రీడల సంఘ కార్యదర్శి ఎస్.శ్రీనివాసరావు, పీఈటీ సంఘ ముఖ్య ప్రతినిధులు కె.రాజారావు, కె.సుజాత, కె.హరిబాబు, ఆర్సీ రెడ్డి, వాసుదేవాచారి, వెంకటరమణ, ఆనంద్‌కిరణ్, సునీత, జగదీష్, రవి, వివిద యాజమాన్య పాఠశాలల పీఈటీలు పాల్గొన్నారు.

శారదా కంపెనీలో అప్రంటీస్‌కు ఇంటర్వ్యూలు


కోష్టల్‌లో ఇంటర్వ్యూ నిర్వహిస్తున్న శారదా కంపెనీ ప్రతినిధులు

కొత్తవలస రూరల్:

విజయనగరం, విశాఖపట్నం, శ్రీకాకుళానికి చెందిన వివిధ ఇంజినీరింగ్ కళాశాలల్లో చదువుతున్న ఈఈఈ, మెకానికల్ బీటెక్ విద్యార్థులు కంటకాపల్లి శారదా అల్లాయిస్ కంపెనీలో ఒక సంవత్సర కాలంపాటూ అప్రంటీస్ చేసేందుకు బుధవారం నరపాం కోష్టల్ ఇంజినీరింగ్ కళాశాలలో శారదా కంపెనీ ప్రతినిధులు ఎన్ సూర్యనారాయణమూర్తి సీనీయర్ మేనేజరు, శంకరరావు, వెంకటరావు మేనేజర్ మెకానికల్, దీపక్ కుమార్ ఎలక్ట్రికల్ ఇన్‌స్ట్రుమెంట్స్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూలకు మూడు జిల్లాలకు చెందిన 25 మంది విద్యార్థులు పాల్గొన్నారని రాత పరీక్షలో ఎంపికైన విద్యార్థులకు రెండురోజుల్లో ఫలితాలు ప్రకటిస్తారని కళాశాల ప్లేస్‌మెంటు అధికారి అడపా శ్రీనివాసరావు తెలిపారు. ట్రైనీ కాలంలో ఒక్కొక్కరికి నెలకు 5 వేలు రూాలు స్టైఫండ్‌గా ఇస్తారని ప్రిన్సిపాల్ డాక్టర్ వీఆర్‌కే నరసింహారాజు తెలిపారు. కార్యక్రమంలో సీతం అధ్యాపకులు గీత నాయుడు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తం

- నేరసమీక్షలో ఎస్పీ సీఎం త్రివిక్రమవర్మ


సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ త్రివిక్రమవర్మ


పాల్గొన్న అధికారులు

శ్రీకాకుళం సిటీ: సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సీఎం త్రివిక్రమవర్మ సూచించారు. ఈ దిశగా సంబంధిత పోలీస్ అధికారులు ప్రజల్లో చైతన్యం కలిగించాలని ఆదేశించారు. బుధవారం స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.శ్యామలాదేవి మాట్లాడుతూ రానున్న లోక్‌అదాలత్‌లో కనీసం 800 కేసులను రాజీచేసేందుకు ప్రయత్నించాలన్నారు. కేసులకు సంబంధించి న్యాయపరమైన సలహాలు, సూచనలు ఇచ్చారు. ఏపీఎస్‌ఆర్టీసీ డీఎంలు డీఎం ఢిల్లీశ్వరరావు, అరుణకుమారి ట్రాఫిక్ గురించి చర్చించారు. ప్రైవేట్ వాహనాలు నియంత్రించాలని ట్రాఫిక్ డీఎస్పీ పెంటారావుకు ఎస్పీ ఆదేశించారు. విశాఖ జిల్లా సీఐ కె సత్యానారాయణ.. ఆన్‌లైన్ మోసాలపై, ఎల్‌హెచ్‌ఎంఎస్ యాప్‌లపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. కవిటి, కోటబొమ్మాలి, ఎచ్చెర్ల, జెఆర్‌పురం, శ్రీకాకుళం రూరల్, రాజాం ప్రాంతాల్లో ప్రమాదాలు తగ్గించాలని ఆదేశించారు. గణేష్ నిమజ్జనాల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్త వహించాలన్నారు. బక్రీద్ సందర్భంగా ముస్లింలకు నమాజ్, ఇతర కార్యక్రమాలకు ఆటంకం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ ఎస్‌కే షరీన్‌బేగం, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్‌శాఖ డీసీ శివప్రసాద్, డిప్యూటీ డైరక్టర్ నాగమల్లేశ్వరరావు, పీపీలు మల్లిబాబు, డీఎస్పీ భార్గవరావు నాయుడు, వివేకానంద, చంద్రబాబు, వేణుగోపాలరావు, కృష్ణమూర్తినాయుడు, సీఐలు, ఎస్‌ఐలు పాల్గొన్నారు.


డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యూనివర్సిటీ

స్నాతకోత్సవానికి కసరత్తులు

ఎచ్చెర్ల క్యాంపస్:

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయంలో మొదటిసారి స్నాతకోత్సవం నిర్వహించడానికి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. వర్సిటీ 2008 జూన్ 25న ఏర్పాటైంది. జిల్లాలోని డిగ్రీ, పీజీ, బీఎడ్ ఇలా ఆంధ్రా యూనివర్సిటీ అఫిలియేషన్ కళాశాలల నిర్వహణ 2010లో వర్సిటీకి అప్పగించారు. 2014లో మొదటి డిగ్రీ బ్యాచ్, 2013లో మొదటి పీజీ బ్యాచ్‌లు రిలీవ్ అయ్యాయి. అయితే మొదటిసారి ఒరిజినల్ డిగ్రీలను స్నాతకోత్సవం నిర్వహించి అందజేయాలని వర్సిటీ అధికారులు భావిస్తున్నారు. గవర్నర్ ముఖ్య అతిథిగా ప్రతిష్టాత్మకంగా స్నాతకోత్సవం నిర్వహించడానికి ప్రణాళికలు రచిస్తున్నారు. వేడుకకు వీలుంటే గవర్నర్ వస్తారు. లేదంటే వర్సిటీ స్థాయి అధికారులు, దేశంలో ఉన్న ప్రముఖులు హాజరవుతారు.

- సెప్టెంబర్‌లో నిర్వహణకు యోచన
- గవర్నర్‌కు సమాచారం
- త్వరలో ఖరారు కానున్న తేదీ
- బీఆర్‌ఏయూలో ఇదే మొదటి స్నాతకోత్సవం

ఇదివరకే ప్రయత్నించినా..

వర్సిటీ మొదటి వీసీ ప్రొఫెసర్ ఎస్వీ సుధాకర్ స్నాతకోత్సవం నిర్వహించడానికి ప్రయత్నించినా సాధ్యం కాలేదు. మరోవైపు ఓడీ (ఒరిజనల్ ధ్రువీకరణ) పత్రాలు ఇవ్వకుండా, మార్కుల జాబితాలు, ప్రొవిజనల్స్ మాత్రమే అందజేసేవారు. విద్యార్థులు ఓడీల కోసం అందోళన చేశారు. మూడేళ్ల టెర్మ్ తర్వాత ఇన్‌చార్జిగా ఎక్కువ సమయం పనిచేసిన ప్రొఫెసర్ ఆర్‌జీబీ భగవత్ కుమార్ స్నాతకోత్సవంతో సంబంధం లేకుండా ఉత్తీర్ణత సాధించి ఆరు నెలలు పూర్తయిన విద్యార్థులకు ఒరిజనల్ ధ్రువ పత్రాలు ఇచ్చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం స్నాతకోత్సవంతో సంబంధం లేకుండా ఓడీలు అందజేస్తున్నారు. అయితే కొత్త యూనివర్సిటీ ఏర్పడి తొమ్మిదేళ్లు పూర్తవుతున్నా స్నాతకోత్స వం నిర్వహించని వైనంపై ఎన్నో విమర్శలు వచ్చాయి.

ప్రతిష్టాత్మకమే..

ప్రస్తుతం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయం ఇన్‌చార్జి వీసీ బాధ్యతలను జూలై 1న ఆంధ్రా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ గొల్లపల్లి నాగేశ్వరరావు స్వీకరించారు. ఉన్నత విద్యాశాఖ, ఉన్నత విద్యామండలి అధికారులతో మాట్లాడి స్నాతకోత్సవం నిర్వహించాలని నిర్ణయించారు. పూర్తిస్థాయిలో ఏర్పాట్ల ప్రణాళికతో గవర్నర్‌కు కూడా ప్రతిపాదనలు అందజేశారు.

- సెప్టెంబర్ 21, 22, 23 తేదీల్లో గవర్నర్ ఒక తేదీని ఖరారు చేయాల్సి ఉంటుంది.
- మరో పక్క స్నాతకోత్సవ నిర్వహణ నిర్ధారణ తర్వాతకాన్వకేషన్ నోటిఫికేషన్ జారీ చేశారు.
- ఓడీ కోసం విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.
- పీజీ, డిగ్రీ, పీహెచ్‌డీ ఇలా ఒరిజనల్ డిగ్రీ ధ్రువ పత్రాలు విద్యార్థులకు అందజేస్తారు.
- గవర్నర్‌తో పాటు, సమాజంలో ప్రముఖ వ్యక్తిని ఎంపిక చేస్తారు.
- స్నాతకోత్సవ సభ విద్యార్థులకు అనేక కొత్త విషయాలను చెబుతుంది.
- గవర్నర్ వంటి వారు వర్సిటీని సందర్శించటం వల్ల ఇంకొన్ని ప్రయోజనాలు, గుర్తింపు లభిస్తాయి.

కసరత్తులు

ప్రస్తుతం స్నాతకోత్సవం ఎలా నిర్వహించాలి, ఎక్కడ వేదిక ఏర్పాటు చేయాలి, ఎంత మంది విద్యార్థులు ఓడీలకు దరఖాస్తు చేసుకుంటారు అన్న అంశంపై అధికారులు కసరత్తు చేస్తున్నారు. మొత్తం వర్సిటీని స్నాత కోత్సవం సందర్భంగా అధునాతనంగా తీర్చిదిద్దాలని భావిస్తున్నారు. గతంలో అనేక సార్లు నిర్వహణ సాధ్యం కాకపోవడంతో ఈ సారి ఎలాగైనా వేడుక నిర్వహించాలని పట్టుదలతో ఉన్నారు. ఏయూ నిర్వహణ అనుభవం ఉన్న వీసీ ఇక్కడ మొత్తం సమీక్షిస్తున్నారు. తన సమయంలో మొదటి స్నాతకోత్సవం నిర్వహించాలని ఏర్పాట్లు చురుగ్గా చేస్తున్నారు.

ప్రతిష్టాత్మకంగా..



డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయం ఏర్పాటై తొమ్మిదేళ్లు గడుస్తోంది. అయినా ఇంతవరకు మొదటి స్నాతకోత్సవం జరగలేదు. అందుకే ప్రతిష్టాత్మకంగా గుర్తుండేలా, రాష్ట్రంలో వర్సిటీకి గుర్తింపు వచ్చేలా స్నాతకోత్సవం నిర్వహించాలని లక్ష్యం నిర్దేశించుకున్నాం. పక్కాగా స్నాత కోత్సవం నిర్వహిస్తాం. త్వరలో తేదీ ఖరారు కానుంది. సెప్టెంబర్ 21, 22, 23 తేదీల్లో ఒక రోజు ఖరారు కానుంది. తేదీ ఖరారు అవ్వగానే పూర్తిస్థాయి ఏర్పాట్లు ప్రారంభిస్తాం. ఏటా స్నాత కోత్సవం నిర్వహణపై దృష్టి పెడతాం. ఓడీల దరఖాస్తుకు నోటిఫికేషన్ సైతం జారీ చేశాం. పతకాలు అందజేసేందుకు దాతలు సైతం ముందుకు వస్తున్నారు.

– ప్రొఫెసర్ గుంట తలసీరావు, రిజస్ట్రార్, బీఆర్‌ఏయూ

పరుగుల వీరుడు

- పరుగులో రాణిస్తున్న పేదింటి యువకుడు
- రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరుస్తున్న బ్రాహ్మణతర్లా కుర్రాడు

కాశీబుగ్గ:

అతని నేపథ్యం పేదరికం. కానీ అతని ఆసక్తిని ఆ శక్తీ అడ్డుకోలేకపోయింది. పుట్టి పెరిగిందీ చిన్న ఊరు. కానీ విశ్వాన్ని జయించాలనే కోరిక ఆ కాళ్లకు పరుగు నేర్పింది. సౌకర్యాలూ అంతంత మాత్రమే.. కానీ సంకల్పం మాత్రం గెలుపు వెనుక పరుగులు పెట్టేలా అతడిని ప్రోత్సహిస్తోంది. పరుగు పోటీల్లో రాష్ట్ర స్థాయి వరకు వెళ్లిన బ్రాహ్మణతర్లా కుర్రాడు పవన్‌కుమార్ జాతీయ స్థాయిలోనూ పతకాలను పట్టుకోవడానికి ఉవ్విళ్లూరుతున్నాడు. కాసింత సాయం అందితే పతకాల పంట పండిస్తానని నమ్మకంగా చెబుతున్నాడు.

పలాస మండలం బ్రాహ్మణతర్లాకు చెందిన పవన్‌కుమార్ పేద కుటుంబానికి చెందిన వాడు. చిన్ననాటి నుంచి చదువుతో పాటు క్రీడల్లో కూడా అద్భుత ప్రతిభ కనబరిచేవాడు. దీన్ని గుర్తించిన తల్లిదండ్రులు ఇప్పిలి రాజ్యలక్ష్మి, రామారావులు కూలి పని చేస్తూ, కష్టమైన పరిస్థితిలో ఉన్నప్పటికీ తమ కుమారుడు పవన్‌కుమార్‌ను నిత్యం ప్రోత్సహించేవారు. దీంతో పవన్‌కుమార్ పీఈటీ గోవింద్ వద్ద శిక్షణ పొంది పరుగులో పతకాల వేట మొదలు పెట్టాడు. ప్రస్తుతం పద్మలోచనం పీడీ వద్ద శిక్షణ పొందుతున్న పవన్ కుమార్ మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో పతకాలు సాధించాడు.



తల్లిదండ్రుల ప్రోత్సాహం మరువలేనిది

పేద కుటుంబం అయినా మా తల్లిదండ్రుల ప్రోత్సాహం మరువలేనిది. మా కోచ్ పీఈటీ గోవింద్ మంచి పౌష్టికాహారం అందించి మెరుగైన శిక్షణ అందించారు. సీనియర్ క్రీడాకారుడు కూడా బాగా సహకరించేవారు. ఇప్పటికీ ప్రస్తుతం పీడీ పద్మలోచనం వద్ద శిక్షణ పొందుతున్నాను. ప్రస్తుతం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీలో ప్రథమ సంవత్సరం చదువుతున్నాను. ఎప్పటికైనా జాతీయ స్థాయిలో పాల్గొవాలన్నదే నా లక్ష్యం. ఆర్మీ ఉద్యోగం సంపాదించడం కూడా నా లక్ష్యం.

- ఇప్పిలి పవన్‌కుమార్, బ్రాహ్మణతర్లా.

సాధించిన విజయాలు

- 2011లో కాశీబుగ్గలో జరిగిన మొదటిసారి మండల స్థాయిలో 1500 మీటర్ల పరుగు పందెంలో ప్రథమస్థానం నిలవడంతో జిల్లాస్థాయికి ఎంపిక చేశారు. జిల్లా స్థాయిలో 1500 మీటర్ల పరుగు పందెంలో 6వ స్థానంలో నిలిచాడు.
- 2014–15 ఏడాదిలో ఇంటర్ స్కూల్ గేమ్స్‌లో కృష్ణా జిల్లా ఉయ్యూరులో జరిగిన 800 మీటర్ల పరుగు పందెంలో పాల్గొని అందులో 6వ స్థానంలో నిలిచాడు.
- 2015లో వైఎస్ఆర్ కడప జిల్లాలోని పొద్దుటూరులో జరిగిన క్రాస్ కంట్రీలో 11వ స్థానంలో నిలిచాడు.
- 2011లో కృష్ణా జిల్లాలోని మచిలీపట్నంలో జరిగిన క్రికెట్ టోర్నమెంట్ అండర్ 14లో పాల్గొన్నాడు.
- 2015లో శ్రీకాకుళంలో జరిగిన జిల్లాస్థాయిలో 1500 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానంలో నిలిచాడు.
- 2015లో పలాసలో జరిగిన 1500 మీటర్ల రాష్ట్ర స్థాయి పోటీలో తృతీయస్థానంలో నిలిచాడు.
- 2016లో వైఎస్ఆర్ కడప జిల్లాలో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ 800 మీటర్ల పరుగు పందెంలో 8వ స్థానంలో నిలిచాడు.
- 2016–17లో జరిగిన అండర్–19 స్కూల్ గేమ్స్‌లో, కర్నూలులో జరిగిన రాష్ట్రస్థాయి 1500 మీటర్ల పరుగు పందెంలో 9వ స్థానంలో నిలిచాడు.
- 2016లో మెళియాపుట్టిలో జరిగిన 400 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానంలో నిలిచాడు.
- 2017 అక్టోబరులో 9వ తేదీన కాకినాడలో జరిగిన ఆర్మీ రిక్రూట్‌మెంట్‌లో 1600 మీటర్ల పరుగులు పందెంలో 550 మందితో పోటీ పడి ప్రథమస్థానంలో నిలిచాడు.
- 2017లో బీఆర్ అంబేడ్కర్ జన్మదినోత్సవం సందర్భంగా జిల్లా పలాస రైల్వే ఎస్సీ, ఎస్టీ సంఘం వారు నిర్వహించిన 400 మీటర్ల పరుగులో ప్రథమ స్థానంలో నిలిచాడు.
- 2017లో జిల్లా స్థాయి 400 మీటర్ల పరుగులో తృతీయ స్థానంలో నిలిచాడు.
- ఈ ఏడాది జనవరి 12న జరిగిన యువశక్తి యూత్ అసోసియేషన్ గురుదాసుపురంలో 5 కిలోమీటర్ల పరుగు పందెంలో తృతీయ స్థానం సాధించాడు.


సాధించిన పతకాలతో ఇప్పిలి పవన్‌కుమార్

ఇంకా నీటిలోనే..


భామిని: సింగిడి తంపరలో చెరువులా వరదనీరు


మందస: సునాముది గెడ్డ ప్రవాహం

భామిని: ఏజెన్సీలో వరద ముంపు ఇంకా కొనసాగుతోంది. భామిని మండల కేంద్రానికి సమీపంలోని కొండలోయగెడ్డ రిజర్వాయర్ పనులు పూర్తి కాక పోవడంతో కదంబర గెడ్డ, చీకటిలోయ గెడ్డల నుంచి వరద నీరు భామిని, లివిరి పంట భూములను ముంపునకు గురి చేస్తున్నాయి. దిమ్మిడిజోల సమీపంలోని నేల మట్ట రిజర్వాయర్ నుంచి కూడా వరదనీరు పొంగి వచ్చి సొలికిరి తంపరను ముంపునకు గురిచేస్తోందని స్థానికులంటున్నారు. మైదాన ప్రాంతాల్లోనూ ముంపు బారిన పడిన పొలాలు తేరుకోలేదు.


భామిని: ముంపులోనే కొనసాగుతున్న సొలికిరి పంట భూములు


సంతబొమ్మాళి: ముంపు పొలాలను పరిశీలిస్తున్న దృశ్యం

వాగు.. బహుబాగు!


వారం నుంచి కురుస్తున్న వర్షాలతో మండలంలో మనోహర దృశ్యాలు ఆవిష్కృతమవుతున్నాయి. నాగులవలస-వీఆర్ అగ్రహారం గ్రామాల మధ్య ఉన్న రావి చెరువు పూర్తిస్థాయిలో నిండి ఇలా పాల నురగలా ప్రవహిస్తోంది. - జి.సిగడాం

ఉడుం పట్టారు..!


జి.సిగడాం మండలం నాగులవలస-పెంట గ్రామాల మధ్యలోని ఓ రైతు పొలంలో బుధవారం నాలుగు అడుగుల ఉడుము కనిపించింది. ఇంత పొడవు గల ఉడుమును ఎప్పుడూ చూడకపోవడంతో స్థానికులు దీన్ని చూడడానికి తరలివచ్చారు. ఉడుము నాలుగు అడుగుల పొడవు ఉండడంతో పాటు మూడు కిలోల బరువుందని రైతులు తెలిపారు. - జి.సిగడాం



సీతాఫలం.. తింటే వదలం!

గిరిజన సీతాఫలాలు పలాస మార్కెట్‌లో సందడి చేస్తున్నాయి. సీజన్ కావడంతో మహేంద్ర గిరులు, తదితర ప్రాంతాల నుంచి వచ్చిన సీతాఫలాలు మైదాన ప్రాంత వాసుల నోరూరిస్తున్నాయి. టన్నుల కొద్దీ ఫలాలను తీసుకువచ్చిన గిరిజనులు మానెలు, సంచులతో విక్రయిస్తున్నారు. - కాశీబుగ్గ



పచ్చని చెరువు!

మెళియాపుట్టిలోని ఓ చెరువు పచ్చగా కనిపిస్తూ ఆశ్చర్యపరుస్తోంది. సాగునీటి చెరువులో చెంచలకూర ఆకులు ఇలా వ్యాపించడంతో అచ్చం పొలంలాగానే కనిపిస్తూ అచ్చెరువొందిస్తోంది.

- మెళియాపుట్టి